తిరుపతి బస్టాండ్‌లో భారీ చోరీ 2లో

పట్టా తెచ్చిన 'పావుగంట' 3లో

నడిచే గ్రంథాలయం సత్యకుమార్ 11లో

విశాఖపట్నం జట్టు ఘన విజయం 16లో

ఈనాడు కడప

సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు

అక్కెంగుండ్ల కొండల్లో అవినీతి అనకొండలు!

ఈనాడు ఈటీవీ ఆంధ్రప్రదేశ్ పరిశీలన

బోర్లు వేసి, కొండల చుట్టూ ఉన్న భూములకు ఎసరు పెట్టేస్తున్నారు..



సావిశెట్టిపల్లి సమీపంలో బినామీ పేర్లతో ఆక్రమణకు గురైన భూములు ఇవే..




- ప్రభుత్వ భూములను పక్కాగా చెరబట్టి సాగుచేసుకుంటున్న వైనం
- 5 వేల ఎకరాల్లో పాగా.. 2 వేల ఎకరాల స్వాహా
- స్థానికేతరుల పేర్లతో దగా.. మాజీ సైనికుల మాటునా బోగస్‌పత్రాలు
- కొనుగోలు చేశామంటూ బుకాయింపులు.. ఒక్కొక్కరి వద్ద 200 నుంచి 500 ఎకరాలు
- రాజకీయ పెద్దల బంధువుల నుంచి ఆసుపత్రి అధినేతల వరకూ తిష్ట
- అవధూత కాశినాయన మండల పరిధిలో భూబాగోతమిది..

అక్కెంగుండ్ల కొండల్లో అవినీతి మేటలు వేసింది.. సావిశెట్టిపల్లి భూముల్లో అక్రమాల గుట్టలు రూపుదిద్దుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది కాసుల కక్కుర్తి.. కారణాలు ఏవైనా అవధూత కాశినాయన మండల పరిధిలో అంతులేని భూబాగోతాలు ప్రభుత్వానికి సవాలు విసురుతున్నాయి. అటవీ, ప్రభుత్వ భూములనే ఆక్రమించేసిన దుస్థితి ఉండడం, ఆఖరుకు బినామీ పట్టాల మాటున బోగస్ పేర్లతో వందల ఎకరాలు చెరబట్టిన ఆనవాళ్లు కళ్ల ముందే ప్రస్ఫుటంగా కనిపిస్తుండడం సమస్యకు అద్దం పడుతోంది. కాపాడాల్సిన కంచే చేను మేసిన చందంగా కట్టడి చేయాల్సిన రెవెన్యూవర్గాలు అక్రమార్కులకు సాగిలపడడం, ఆక్రమణల్లో తలా పాపం తిలా పిడికెడు మాదిరి పంపిణీకి దిగిన తీరు పక్కాగా బయటపడుతోంది. మాజీ సైనికుల మాటునా భూములను చక్కబెట్టేయడం ఓ ఎత్తయితే.. స్థానికేతరుల పేర్లతో కాగితాలు పుట్టించి కథ నడిపించిన తీరు కళ్లకు కడుతోంది. రాజకీయ పెద్దల బంధువుల నుంచి ఆసుపత్రి అధినేతల వరకు అనేక మంది ఈ వ్యవహారంలో ప్రధాన భూమిక పోషించడం.. ప్రైవేటు సైన్యంతో పహారా నిర్వహిస్తూ ప్రశ్నించే వారిపై దాడులకు దిగడం స్పష్టంగా కన్పిస్తోంది. మాఫియాను తలదన్నే రీతిలో బినామీల రాజ్యంలో అక్రమాల సామ్రాజ్యం నిర్మించుకున్న తీరు ఆధారాలతో బయటపడింది.

ఈనాడు, కడప : శ్రీ అవధూత కాశినాయన మండలం.. కడప జిల్లా సరిహద్దులో నెల్లూరు జిల్లా సరిహద్దుకు దగ్గరగా ఉంది. ఇక్కడ అవధూత కాశినాయన ఆశ్రమం రాష్ట్రవ్యాప్తంగా పేరెన్నికగన్నది కాగా ఆయన పేరు మీదే మండల కేంద్రం ఏర్పాటైంది. అంతటి ప్రత్యేకత ఉన్న సదరు మండలంలో ప్రస్తుతం భారీ భూబాగోతాలు సంచలనం

- మిగతా 7లో



అమ్మానాన్నలూ.. ఒక్క క్షణం బిడ్డల గురించి ఆలోచించండి

క్షణికావేశమే ప్రాణాలు హరిస్తోంది..

మొన్న టి.కోడూరు, నిన్న కొండాపురం, నేడు మైలవరం మండలంలో.. భర్తల చేతుల్లో హతమైన భార్యలు

అనాథలుగా మారుతున్న పిల్లలు

కటుంబ కలహాలే ప్రధాన కారణం

కంటిపాపలు కన్నీటి చారికలు

జులై 5: అనంతపురం జిల్లా తాడిపత్రిలో చెడు వ్యసనాలకు బానిసైన రామసుబ్బారెడ్డి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్నే బలితీసుకుంది. అప్పులపాలైన ఆయన ఆ బాధను తట్టుకోలేక ఇల్లాలు, ఇద్దరు కుమార్తెలను సుత్తితో కొట్టి చంపి తర్వాత రోజూ తానూ పురుగులమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. పెద్ద కుమార్తె ప్రసన్న తల్లిదండ్రులు, తోబుట్టువులను కోల్పోయి ఒంటరిగా మిగిలింది. కొండాపురం మండలం టి.కోడూరుకు చెందిన ఈ కుటుంబం కుమార్తెల చదువు కోసమే తాడిపత్రికి వెళ్లడం గమనార్హం.



అమ్మానాన్నలను పోగొట్టుకుని ఒంటరిగా మిగిలిన ప్రసన్న

జులై 31: కొండాపురం మండలం ఏకలవ్యనగర్‌కు చెందిన చిన్న నాగమ్మను అదే కాలనీకి చెందిన నగేష్ 2003లో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కుటుంబ కలహాలతో 2016 జూన్ 2న భార్యను చంపి పొట్టిపాడు సమీపంలోని చిత్రావతి నదిలో పూడ్చిపెట్టాడు. జులై 31న మృతురాలి అస్థిపంజరాన్ని కనుగొన్నారు. నగేష్ పోలీసుల అదుపులో ఉండడంతో వారి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు అనాథలుగా మారారు.



భర్త చేతిలో మృతి చెందిన చిన్న నాగమ్మ (దాచిన చిత్రం)

ఆగస్టు 11: పాత రాయచోటిలో నివాసముంటున్న షేక్ జిలానీబాషా చెడు అలవాట్లకు బానిసై అదనపు కట్నం కోసం భార్యను వేధించేవాడు. కట్నం ఇవ్వలేదని ఈనెల 11న కత్తిపీటతో దాడిచేసి ఆమెను తీవ్రంగా గాయపరిచాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు.



ఆదివారం మైలవరం మండలం దొమ్మరనంద్యాలలో భర్త చేతిలో హత్యకు గురైన రమీజ

ఆగస్టు 13 : మైలవరం మండలం దొమ్మరనంద్యాలలో తోళ్లమడుగు దస్తగిరి కుటుంబ కలహాలతో భార్య రమీజాను గొడ్డలితో నరికి దారుణంగా చంపాడు. వీరికున్న ఓ కుమారుడు, కుమార్తె తల్లి ప్రేమకు దూరమయ్యారు.

మైలవరం (జమ్మలమడుగు గ్రామీణ), న్యూస్‌టుడే : క్షణికావేశంలో కుటుంబ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలకు వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోతున్నారు. కుటుంబకలహాలు, చెడువ్యసనాలు, వివాహేతర సంబంధాలు, ఆర్థిక ఇబ్బందులు.. ఇలా వివిధ రకాల కారణాల వల్ల హత్యలు, ఆత్మహత్యలకు పాల్పడుతూ.. తమ పిల్లలను విధి దయకు వదిలేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తు పట్ల వారు ఒక్క క్షణమైనా

- మిగతా 7లో

కట్టుకున్నవాడే కడతేర్చాడు 2లో

నిఘా నీడలో జిల్లా

- త్వరలో కమాండ్ కంట్రోల్ గది ఏర్పాటు
- జిల్లావ్యాప్తంగా మరో 1100 నుంచి 2 వేల వరకు సీసీ కెమెరాల ఏర్పాటు
- జిల్లాలో ఎక్కడ ఏమి జరిగినా చూసేలా ఏర్పాట్లు

అన్ని చోట్ల పోలీసులు ఉండరు.. పైగా 24 గంటల పాటూ నిఘా ఉంచాలంటే పోలీసులకు సాధ్యం కాదు. కొన్ని సమయాల్లో పోలీసులు చేయలేని పనులను సీసీ కెమెరాలు చేస్తుంటాయి. జిల్లాలో ఇటీవల కాలంలో పలు కేసులు సీసీ కెమెరాల ద్వారా పరిష్కరించిన దాఖలాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పుడున్న సీసీ కెమెరాలే కాకుండా మరో 1100 నుంచి 2000 వరకు అదనంగా ఏర్పాటుచేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. సీసీ కెమెరాలన్నింటినీ అనుసంధానం చేసేందుకు కమాండ్ కంట్రోల్ గదిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్నారు. ఆ గదిలో సినిమా తెర మాదిరిగా పెద్ద తెర ఉంటుంది. అన్ని కెమెరాలను ఆ తెరపై చూసుకోవచ్చు. గతంలో కేవలం పోలీసులు మాత్రమే చూసుకునేందుకు వీలు ఉండేది. ఇప్పుడు కలెక్టరు కూడా చూడొచ్చు. ఈ పనులను నేడే, రేపో ప్రారంభించనున్నారు.



సీసీ కెమెరాల కంట్రోల్ గదిని పరిశీలిస్తున్న అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ మాసూంబాషా

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏడాది నుంచి జిల్లాలో సీసీ కెమెరాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కడపలో దాతల సహకారంతో సుమారు 80 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటన్నింటికి సంబంధించిన కంట్రోల్ గదిని కడప డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. కడపతో పాటు ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల, రాజంపేట, రాయచోటి, పులివెందుల తదితర ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటుచేశారు. వీటి వలన నేరాలు కాస్త తగ్గుముఖం పట్టాయని చెప్పవచ్చు. అలాగే పోలీసులు ఛేదించలేని

- మిగతా 7లో

స్వగ్రామానికి వెంకటరమణారెడ్డి మృతదేహం


మృతుడు వెంకటరమణా రెడ్డి (దాచిన చిత్రం)


గరుగుపల్లి(గాలివీడు) న్యూస్‌టుడే: మండల పరిధిలోని గరుగుపల్లి పంచాయతీ ఇడపనుచేనుపల్లికు చెందిన ఎద్దుల వెంకటరమణా రెడ్డి(45) మృతదేహం సోమవారం రాత్రి స్వగ్రామానికి చేరినట్లు సమీప బంధువులు పేర్కొన్నారు. రెండేళ్ల కిందట గల్ఫ్ దేశానికి బతుకుదెరువు కోసం వెళ్లిన ఆయన గత నెల 9న మృతి చెందిన విషయం తెలిసిందే. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి భార్య పార్వతమ్మ, బంధువులు పలు ప్రయత్నాలు చేశారు. చివరకు అనుమతి అభించడంతో చెన్నైకి విమానంలో తీసుకువచ్చారు. రాత్రి పొద్దుపోయాక సొంతింటికి మృతదేహం తీసుకువచ్చామని బంధువులు తెలిపారు. మృతుని కుమారులు ఇద్దరు, తలిదండ్రులు, బంధువులు నెలరోజులుగా తీవ్ర నిరీక్షణలో గడిపారు. మృతదేహాన్ని తీసుకురాగానే గ్రామంలో విషాదం అలుముకుంది.

రికార్డు అసిస్టెంటు మృతిపై అనుమానాలు


మృతిచెందిన కంచుకోట ఓబులేసు

గోపవరం, న్యూస్‌టుడే: మండల పరిదిలోని చెన్నవరం గ్రామానికి చెందిన కంచుకోట ఓబులేసు (44) ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో నిద్రిస్తూ గుండెపోటుకు గురై మృతిచెందినట్లు భార్య లక్షుమ్మ పేర్కొన్నారు. అయితే ఈయన మృతిపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సోమశిల ప్రాజెక్టు, తెలుగుగంగ డివిజన్ 1లో రికార్డు అసిస్టెంటుగా పనిచేస్తున్న ఓబులేసు శనివారం విధులు ముగించుకొని సాయంత్రానికి చెన్నవరం చేరారు. ఆదివారం ఇంటివద్దనే ఉన్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి బయట నిద్రిస్తూ గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయమై పోలీసులకు కొందరు గ్రామస్థులు ఓబులేసు ఆత్మహత్యకు పాల్పడ్డాడంటూ సమాచారం అందించారు. దీంతో రూరల్ ఎస్సై హేమాద్రి ఘటనా స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. గ్రామస్థులు కొందరు ఇచ్చిన సమాచారం మేరకు విచారణ చేపట్టామని వైద్యుల నివేదిక ఆధారంగా కేసును బదలాయిస్తామని ఎస్సై పేర్కొన్నారు. ఓబులేసుకు 6, 3, 1 సంవత్సరాల వయస్సు కలిగిన ముగ్గురు కుమారులున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

వేముల, న్యూస్‌టుడే: వి.కొత్తపల్లె సమీపంలోని వ్యవసాయ పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇతను గత రెండురోజుల నుంచి గ్రామ సమీపంలో తిరుగుతుండేవారు. శనివారం సాయంత్రం కూడా కొందరు గ్రామస్థులకు కనిపించారు. తెల్లవారేసరికి సమీపంలోని వేపచెట్టుకు ప్లాస్టిక్ తాడుతో గొంతుకు ఉరివేసుకొని కనిపించాడు. ఆదివారం వ్యవసాయ పనులకు వెళ్లిన కొందరు మృతదేహం చెట్టుకు వేలాడుతుండడం చూశారు. విషయాన్ని వీఆవ్వో నారాయణకు చేరవేశారు. దీంతో వీఆర్వో సమాచారాన్ని పోలీసులకు అందించారు. ఇన్‌ఛార్జి ఎస్సై నరేందకుమార్ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మృతుడు టీషర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడు. వ్యక్తికి సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. ఎడమ చేతి మీద హిందీలో కిరణ్ అనే పేరుంది. కుడిచేతి మీద ప్రేమకు చిహ్నంగా ఉండే గుర్తులో కే అని ఉంది. మృతదేహాన్ని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. ఈ సంఘటనకు సంబంధించి వీఆర్వో నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రాజారెడ్డి తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో భారీ చోరీ

350 గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం భారీ చోరీ జరిగింది. క్రైమ్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కడప జిల్లా నందలూరుకు చెందిన అక్బర్‌అలీఖాన్ సతీమణి హుసేన్‌బీ తన బంధువులతో కలసి ఆదివారం ఉదయం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంది. పీలేరులో జరుగుతున్న తమ బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉండగా ఆమె బ్యాగ్‌లో ఉంచుకున్న 350 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీచేశారు. బస్టాండ్‌లో అధిక రద్దీ ఉండడంతో ఇదే అదునుగా దొంగలు విజృంభించారు. బాధితురాలు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

ప్రాణాలు పోతున్నా.. పట్టించుకోరా..

- నెత్తురోడుతున్న కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి
- కానరాని వేగ నిరోధకాలు


ఎత్తుపల్లాలుగా ఉన్న పీలేరు వైపు నుంచి రాయచోటికి వెళ్లే రహదారి


పల్లంగా ఉన్న రాయచోటి వైపు నుంచి పీలేరుకు వెళ్లే రహదారి

సంబేపల్లె, న్యూస్‌టుడే: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలో మోటకట్ల బస్టాపు వద్ద వెంకటశివసాయి ఆలయం ఉంది. ఈ ఆలయం వద్ద నిత్యం భక్తులు రద్దీగా ఉంటారు. దీనికి తోడు పీలేరు, రాయచోటి వైపు నుంచి ఈ రహదారి ఎత్తు పల్లాలుగా ఉండడంతో వాహనాలు వేగంగా రావడంతో పలువురు భక్తులు, ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. 2010 నుంచి 2017 జులై వరకు సుమారు 60 మందికి పైగా మృత్యువాత పడ్డారని అధికారులు చెబుతున్నారు. కనీసం నిత్యం రద్దీగా ఉన్న ప్రాంతంలోనైనా ఎన్‌హెచ్ అధికారులు వేగనిరోధకాలు ఏర్పాటు చేస్తే కొంతమేర ప్రాణనష్టం జరగకుండా ఉండవచ్చని పలువురు స్థానికులు, భక్తులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత గ్రామాల ప్రజలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదంటున్నారు. నాలుగు నెలల క్రితం లారీ ఢీకొని ఒకరు, ఆర్టీసీ బస్సులు ఢీకొని నలుగురు మృతి చెందారు. కనీసం బస్టాపు వద్ద వేగనిరోధకం ఉంటే ఆ నలుగురు ప్రాణాలు కాపాడుకునే వారని స్థానికులు పేర్కొంటున్నారు. రహదారి విస్తరణ పనులు జరిగే సమయంలోనైనా జిల్లా ఉన్నతాధికారులు ఎత్తుపల్లాలుగా ఉన్న రహదారిని చదును చేసింటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. జాతీయ రహదారి అనుకుని వెంకటశివసాయి ఆలయం ఉండడంతో నిత్యం ఈ ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతోంది. భక్తులు ఆదిమరచి రోడ్డు దాటుతున్న సమయంలో ఎక్కడ వాహనాలు ఢీకొంటాయోనని భయాందోళన చెందుతున్నారు. ఆలయం రహదారి పక్కన ఉండడంతో ఇక్కడ ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతోంది. కడప జిల్లా సరిహద్దు ప్రాంతం దాటి చిత్తూరు జిల్లాలో ప్రవేశించిన వెంటనే కలకడ పోలీస్‌స్టేషన్ వద్ద పెద్ద వేగనిరోధకాలు ఉన్నాయి. కడప జిల్లాలో చాలా వరకు నిరోధకాలు లేవు. మోటకట్ల బస్టాపు వద్ద పలువురు ప్రాణాలు కోల్పోగా మరికొందరు అవిటి వాళ్లగా తయారయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మోటకట్ల ఆలయం వద్ద, దేవపట్ల, సంబేపల్లె బస్టాపుల వద్ద వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అధికారులు చొరవ తీసుకోవాలి



కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. దీనికితోడు మోటకట్ల బస్టాపు వద్ద ఆలయం ఉండడంతో రహదారిలో వెళ్లె యాత్రికులు ఆలయం వద్ద వాహనాలు ఆపి స్వామివారిని దర్శించుకునేందుకు వెళ్తుంటారు. స్వామివారి దర్శనం కోసం వెళ్లే భక్తులు రోడ్డుకు అటువైపు కొబ్బరికాయల కోసం రహదారి దాటాల్సి వస్తుంది. అలాంటప్పుడు ఆదమరిచి వెళ్తే ఇక ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని ఎన్‌హెచ్ అధికారులు గమనించి వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలి.

-రామాంజులు, ముద్దినేనివాండ్లపల్లె

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం



జాతీయ రహదారిలో నిత్యం వాహనాల తనిఖీలు ముమ్మరం చేశాం. అలాగే రాత్రిళ్ల గస్తీ నిర్వహిస్తున్నాం. దీంతో చాలా వరకు వాహనాల డ్రైవర్లు అప్రమత్తయ్యారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో వేగనిరోధకాలు ఏర్పాటుకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. వచ్చిన వెంటనే అక్కడ నిరోధకాలు ఏర్పాటు చేయిస్తాం.

-సయ్యద్‌హాషం ఎస్సై, సంబేపల్లె

జిల్లా ఆర్టీసీకి ఒక్క రోజే రూ.129 లక్షల ఆదాయం

శనివారం ఉదయం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకూ తగ్గని రద్దీ

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: వరసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో జిల్లా ఆర్టీసీకి శనివారం ఒక్క రోజే రూ.129 లక్షల ఆదాయం వచ్చింది. కడప డిపోకు అత్యధికంగా రూ.30 లక్షల ఆదాయం రావడం విశేషం. సెలవులతో పాటు వివాహాలు, మూడో శ్రావణ శనివారం.. ఇవన్నీ కలసిరావడంతో ఆర్టీసీ బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. హైదరాబాదు, చెన్నై, విజయవాడ, బెంగళూరు ప్రాంతాలతో పాటు కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి తదితర ప్రాంతాలకు కూడా రద్దీ ఎక్కువగా ఉంది. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటుచేశారు. అదనంగా ఎన్ని బస్సు సర్వీసులు నడిపినప్పటికీ ప్రయాణికుల రద్దీ మాత్రం తగ్గలేదు. అధికారులు దగ్గరుండి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల సకాలంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఆదివారం తెల్లవారుజాము వరకు ప్రయాణికుల రద్దీ తగ్గలేదు. తిరుగుప్రయాణానికి సంబంధించి కూడా ప్రధాన ప్రాంతాల నుంచి జిల్లాలోని వివిధ బస్సుస్టేషన్లకు అదనపు బస్సులు నడపనున్నారు. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులను పెంచుతామని ఆర్టీసీ అధికారులు చెప్పారు.



ఓ బస్సు వద్ద కిక్కిరిసిన ప్రయాణికులు

డిపోల వారీగా వచ్చిన ఆదాయం.. ప్రయాణికుల నిష్పత్తి శాతం ఇలా..

డిపో	ఆదాయం	ప్రయాణికుల నిష్పతి శాతం
కడప	రూ.30 లక్షలు	101
ప్రొద్దుటూరు	రూ.25 లక్షలు	96
పులివెందుల	రూ.18 లక్షలు	97
బద్వేలు	రూ.10 లక్షలు	95
జమ్మలమడుగు	రూ.10 లక్షలు	93
మైదుకూరు	రూ.7 లక్షలు	91
రాజంపేట	రూ.12 లక్షలు	98
రాయచోటి	రూ.17 లక్షలు	89

కట్టుకున్నవాడే కడతేర్చాడు

కుటుంబ కలహాలతో భర్త చేతిలో భార్య హత్య


సంఘటన స్థలంలో పోలీసులు

దొమ్మరనంద్యాల(జమ్మలమడుగు గ్రామీణ), న్యూస్‌టుడే: కట్టుకున్న భార్యనే కడతేర్చిన ఘటన మైలవరం మండలం దొమ్మరనంద్యాలలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దొమ్మరనంద్యాల కొత్త మసీదు సమీపంలో దంపతులు తోళ్లమడుగు దస్తగిరి(45), రమీజ(40) నివసిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె, కుమారుడు. కుమార్తెకు వివాహ కాగా కుమారుడు నంద్యాలలోని లేత్ మిషన్‌లో పనిచేస్తున్నాడు. కూలీ పనులు చేసుకుంటూ రమీజ కుటుంబ భారాన్ని మోసేది. దంపతుల మధ్య కుటుంబ కలహాల కారణంగా తరచూ గొడవలు జరుగుతుండేవి. దస్తగిరి మానసిక పరిస్థితి ఒక్కోసారి సరిగ్గా లేకపోవడంతో గతంలోనూ తల్లిదండ్రులు, తమ్ముడిపై దాడికి యత్నించాడు. ఈ క్రమంలో ఖర్చుల కోసం డబ్బులు అడగగా భార్య లేవని చెప్పడంతో కోపంతో ఆదివారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న రమీజాను గొడ్డలితో నరికాడు. ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లవారినా కోడలు ఇంకా నిద్రలేవలేదని అత్తామామలు ఇంట్లోకి వెళ్లి చూడగా రమీజ రక్తపు మడుగులో కనిపించింది. దీంతో వారు పోలీసులకు సమాచారమందించారు. మైలవరం ఎస్ఐ సునీల్‌కుమార్, జమ్మలమడుగు గ్రామీణ సీఐ ఉమామహేశ్వర రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు.



కోటపాడు కనుమ సమీపంలో 2013 డిసెంబరులో పేదలకు పంపిణీ కోసం ఎంపిక చేసిన భూమి

- 'ఏడో విడత' లబ్ధిదారులకు కలిసొచ్చిన సర్కారు నిర్ణయం
- ఆన్‌లైన్‌లో అందుబాటులోకి డీకేటీ భూముల పత్రాలు
- ఆఘమేఘాలపై తీసుకున్న లబ్ధిదారులు
- పేదల చేతుల్లో 1బి, పట్టాదారు పుస్తకాలు

పట్టా తెచ్చిన పావుగంట

..అధికారులకు తంటా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు భూములు ఇవ్వాలని మునుపటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆరు విడతల్లో వేలాది ఎకరాలను పంపిణీ చేశారు. మరికొందరు తమకు కూడా ఇవ్వాలని అభ్యర్థించడంతో అర్హులను గుర్తించి ఏడో విడత పంపిణీకి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారు. అధికారులు కూడా భూమి పంపిణీకి అవసరమైన పత్రాలను సిద్ధం చేశారు. అంతలోనే ప్రభుత్వం మారిపోయింది. అనర్హులకు భూములు ఇస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. దీంతో ఎవరికీ సెంటు స్థలం ఇవ్వవద్దని సంకేతాలు అందాయి. అంతే అధికారులు పట్టాల పంపిణీ ఆపేశారు. మూడున్నరేళ్లుగా పేదలు ఎదురుచూశారు. నిన్నటిదాకా వారి నిరీక్షణ ఫలించలేదు. ఇక ఇవ్వరేమోనని నిరాశ చెందారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం.. 'పావు గంటలో ఈ- పట్టాదారు పాసు పుస్తకం' ఇస్తామని ప్రకటించింది. ఇదే ఏడో విడత లబ్ధిదారులకు వరమైంది. ఎవరూ ఊహించని విధంగా భూహక్కు పత్రాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇది తెలిసిన వెంటనే లబ్ధిదారులు ఆఘమేఘాలపై మీసేవ కేంద్రాలకు పరుగు తీశారు. తమకు సంబంధించిన భూ పత్రాలను తీసుకున్నారు. ఇదితెలిసి రెవెన్యూ శాఖ అధికారులు కంగుతిన్నారు. పట్టాదారు పుస్తకాలు ఆన్‌లైన్‌లోకి ఎలా వచ్చాయని విస్తుపోతున్నారు.

మూడున్నరేళ్లుగా ఎదురుచూపు.. : జిల్లాలో 2013లో ఏడో విడతలో 6,525 మందికి 9,881 ఎకరాలను పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న భూమిని బట్టి ఒక్కొక్కరికి ఎకరా నుంచి మూడెకరాల వరకు ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఎవరికీ ఏ సర్వే నంబరులో ఎంత విస్తీర్ణంలో ఇవ్వాలనేది తీర్మానం చేశారు. అసైన్‌మెంట్ కమిటీలోనూ ఆమోద ముద్ర వేశారు. ఆమేరకు రాబడిశాఖ యంత్రాంగం డీకేటీ పట్టా, పట్టాదారు పాసు పుస్తకం, భూమి యాజమాన్య హక్కు



ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన పత్రాలు

పత్రాలు, 1బి ఇలా అన్నింటిని సిద్ధం చేశారు. త్వరలోనే పంపిణీ చేస్తామని ప్రకటించారు. కొద్దిరోజులు గడిచిన తర్వాత ఎన్నికలు వచ్చాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏడో విడతలో భూములను పంపిణీ చేయరాదని అధికారులకు ఆదేశాలందాయి. అంతే తమకు భూములొస్తాయని ఆనందించిన వారికి నిరాశే మిగిలింది.

● మూడున్నరేళ్లుగా పేదలు మండల, డివిజన్, జిల్లా కార్యాలయాల చుట్టూ ఎన్నోమార్లు తిరుగుతున్నా ఎలాంటి ఫలితం లేదు. ఇటీవల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈ సమయంలో పాత పేర్లను తొలగించి కొత్తగా తమకు అనుకూలమైన వారికి భూమి దక్కేలా ప్రతిపాదించాలని అధికార పార్టీ నాయకులు యత్నించారు. ఇది వివాదాస్పదంగా మారింది. దీంతో పాలకులు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో డీకేటీ పట్టా పత్రాలు, పాసుపుస్తకాలు టైటిల్ డీడ్‌లు రాబడి శాఖ కార్యాలయాలకే పరిమితమయ్యాయి. ఎవరికీ భౌతికంగా ఎక్కడ భూమి ఉందనేది అధికారులు చూపించలేదు. కాకపోతే కొంతమందికి సంబంధించిన భూముల సమాచారాన్ని మాత్రం గతంలోనే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇందులో డిజిటల్ సంతకంతో అనుసంధానం చేశారు. పంపిణీ చేయకపోయినా 1బి మాత్రంలో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేది. పాసుపుస్తకం, టైటిల్ డీడ్ సమాచారం అందులో లభించలేదు.

ఆన్‌లైన్‌తో వరించిన అదృష్టం

ఈనెల 4న రెవెన్యూశాఖలో ఐటీ ఆధారిత సేవలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) డైరెక్టరు జనరల్ నీతావర్మతో చర్చించారు. ఎలక్ట్రానిక్ పట్టాదారు పుస్తకం జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. బయోమెట్రిక్ విధానంలో భూమి యజమాని వేలిముద్రలు తీసుకుని ఆధార్ సంఖ్యతో అనుసంధానమైతే 'పావు గంటలో పాసుపుస్తకం' ఇస్తామని సీఎం ప్రకటించారు. ఈ నిర్ణయమే ఏడో విడత భూ పంపిణీకి ఎంపికైన లబ్ధిదారులకు వరంగా మారింది. భూ పత్రాలన్నీ ఆన్‌లైన్‌లో ఉన్నట్లు కొందరు గుర్తించారు. గత బుధవారం ఒంటిమిట్టలోని రెండు మీసేవ కేంద్రాల్లో 80 మందికిపైగా పత్రాలు తీసుకున్నారని తెలిసింది. తొలుత తహసీల్దారు డిజిటల్ సంతకం రాలేదనుకున్నారు. పత్రాలు తీసుకున్నా చెల్లుబాటు కావని కేంద్రాల నిర్వాహకులు నమ్మించారు. పత్రాలను తీసుకేనే సరికి వాటిని అధికారంగా ధ్రువీకరణ చేసినట్లు స్పష్టమైంది. దీంతో పేదల కళ్లలో ఆనందం కనిపించింది. అంతే ఈ సమాచారం అందుకున్న చాలామంది మీసేవ కేంద్రాలకు పరుగుతీసి పత్రాలు తీసేసుకున్నారు. 70- 75 శాతం మంది లబ్ధిదారుల పత్రాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి.

పరిశీలన చేస్తాం..

ఏడో విడతలో వ్యవసాయ భూములను పంపిణీ చేయాలని గతంలో లబ్ధిదారులను ఎంపిక చేసిన మాట వాస్తవమే. కాకపోతే ఒంటిమిట్ట మండలంలో డీకేటీ పత్రాలు, పట్టాదారు పుస్తకాలు ఎవరికీ పంపిణీ చేయలేదు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఇందుకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయన్న సమాచారం నా దృష్టికి వచ్చింది. ఈ సమాచారం ఆన్‌లైన్లోకి ఎలా వచ్చిందో తెలుసుకుంటా. ఆ తర్వాత ఏం చేయాలనేది ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

- వి.వీరబ్రహ్మం, ఆర్డీవో, రాజంపేట

తానా ఖ్యాతిని నలుదిశల

వ్యాపింప చేయాలి

- సీమ బిడ్డ తానా అధ్యక్షుడవడం సంతోషం
- మంత్రులు గంటా, ప్రత్తిపాటి



తానా అధ్యక్షులు వేమన సతీష్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు. చిత్రంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

రాజంపేట, న్యూస్‌టుడే : అగ్రరాజ్యమైన అమెరికాలో తెలుగు ప్రజలకు అండగా నిలిచిన తానా ఖ్యాతిని నలుదిశల వ్యాపింప చేయాలని మంత్రి గంటా శ్రీనివాసరావు కోరారు. తానా అధ్యక్షుడిగా ఎన్నికై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన వేమన సతీష్‌కు రాజంపేట పట్టణంలో ఆదివారం సాయంత్రం మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సభలో గంటా మాట్లాడుతూ విశాఖ ప్రాంతంలో తుపాను వచ్చినప్పుడు తానా ద్వారా వేమన సతీష్ ఎంతో సహాయం చేశారని చెప్పారు. తానా అధ్యక్షుడిగా గతంలో చేసిన సేవలకు మించి చేయాలని అభిలషించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ.. తెదేపా అధికారంలో లేనిరోజుల్లోనే చంద్రబాబు అమెరికాకు వెళితే అక్కడ పసుపు దుస్తులు, కండువాలు, జెండాలతో ఘన స్వాగతం పలికిన ఘనత సతీష్‌దని ప్రశంసించారు. అమెరికాలో ఎవరు కష్టాల్లో ఉన్నా ముందుండి ఆదుకుంటున్న మంచి వ్యక్తి సతీష్ అని అభినందించారు. తానా ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. తానా అధ్యక్షుడు వేమన సతీష్ మాట్లాడుతూ.. రాయలసీమ బిడ్డనైన నేను ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని తానా అధ్యక్షుడిగా విజయాన్ని సాధించినట్లు చెప్పారు. గుంటూరు, కృష్ణా జిల్లాలు తానాకు రెండు కళ్లులాంటివన్నారు. అమెరికాలో తెలుగువారికి ఎలాంటి కష్టమొచ్చినా, ఇబ్బందులు ఉన్నా తానాకు ఫోన్ చేస్తారన్నారు. తానాపై అక్కడి తెలుగు ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సి.ఎం.రమేష్, జి.మోహన్, ఎమ్మెల్యేలు సత్యప్రకాష్, మాధవనాయుడు, బత్యాల చెంగల్రాయులు, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య, బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగోతు రమేష్‌నాయుడు, రైల్వేకోడూరు తెదేపా ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు, తెదేపా జిల్లా మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మాజీ అధ్యక్షురాలు పత్తిపాటి కుసుమకుమారి, రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రహమాన్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం : తానా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా రాజంపేటకు వచ్చిన వేమన సతీష్‌కు మిత్రబృందం ఘనస్వాగతం పలిగింది. స్థానిక ర.భ.శాఖ కార్యాలయం నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈడిగపాళెం వద్ద మైనార్టీలు సత్కారం చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బోయపాళెం వద్ద తెదేపా జిల్లా మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.



వేమన సతీష్‌కు ఆత్మీయ సన్మానం

38వ రోజుకు చేరిన 'ఉక్కు' దీక్షలు

బిల్టప్ (కడప), న్యూస్‌టుడే: కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ రాకపా ఆధ్వర్యంలో కడప కోటిరెడ్డికూడలిలో చేస్తున్న ఉక్కు దీక్షలు ఆదివారానికి 38వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను వేణు శిక్షణ కేంద్రం అధినేత వేణు ప్రారంభించి, మాట్లాడుతూ.. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలే నిర్ణయించాయని, అయితే మళ్లీ ఇప్పుడు అవే ప్రభుత్వాలు సాధ్యం కాదంటున్నాయన్నారు. ఎవరిని మోసం చేయాలని ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాయలసీమ ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఏకంగా శ్రీకృష్ణ కమిటీయే చెప్పిందని, ఆ ఉద్దేశ్యంతోనే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని ప్రజలు భావించారని చెప్పారు. కానీ అదంతా పచ్చి మోసమని ఇప్పుడు భావిస్తున్నారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారంచేస్తూ కడపజిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, లక్ష్మీనారాయణ, రమణ, వరలక్ష్మి, సన్నీ, సునీల్, దామోదర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



డప్పు వాయిస్తూ దీక్షా శిబిరంలో నిరసన చేస్తున్న ప్రజానాట్య మండలి సభ్యులు

రాయితీ రుణాల మంజూరులో

రాజకీయ జోక్యం వద్దు



మాట్లాడుతున్న భాకపా జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య

బిల్టప్ (కడప), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు మంజూరుచేసే రాయితీ రుణాల మంజూరులో రాజకీయ జోక్యం వద్దని భాకపా జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం కడపలోని అభావిస ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అసలే నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారని, అర్హులైన వారికి రుణాలు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో అధికార పార్టీ నాయకులు తమకు సంబంధించిన అభ్యర్థులకే రుణాలు వచ్చేలా చేస్తున్నారని, జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కొమ్మద్ది ఈశ్వరయ్య, మద్దిలేటి, ప్రసాద్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

పేదలందరికీ పక్కా గృహాలు

చిట్వేలి, న్యూస్‌టుడే: అర్హులైన పేదవారందరికీ పక్కాగృహాలను నిర్మించి ఇవ్వడమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని రైల్వేకోడూరు నియోజకవర్గ తెదేపా బాధ్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. ఆదివారం కేవీ అగ్రహారంలో జరుగుతున్న మసెమ్మ తిరుణాలలో పాల్గొని పూజలను నిర్వహించారు. అనంతరం ర.భ. శాఖ భవనంలో విలేకరులతో మాట్లాడుతూ చిట్వేలి మండలానికి 500 పక్కా గృహాల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించామని, అందులో మొదటి విడతగా 300 గృహాలు మంజూరయ్యాయన్నారు. రెండోవిడతలో మిగిలిన 200 గృహాలను సత్వరమే మంజూరు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వరచౌదరి, యేదోటి రాజశేఖర్‌నాయుడు, పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, పెంచల్‌రెడ్డి, తెదేపా యువత అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, ఈశ్వరయ్య, రమేష్, టి.వెంకటేష్, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రహసనం



బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల పాట్లు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వరుసగా సెలవులు రావడంతో రైల్వేకోడూరు పాతబస్టాండులో రోజంతా రద్దీ కొనసాగుతోంది. తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి వెళ్లే భక్తులు, తిరుపతి ఆసుపత్రులకు వెళ్లేవారు, కోడూరు నుంచి తమ సొంతూళ్లకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు.. ఇలా అన్ని తరగతుల ప్రజలు ప్రయాణాల కోసం వరుస కడుతున్నారు. ఏ బస్సు వచ్చినా దాన్ని చుట్టుముట్టేస్తున్నారు. కనీసం నిలబడడానికి కాసింత చోటుదొరికాన చాలనుకుంటూ బస్సెక్కేస్తున్నారు. ఓ వైపు బైపాస్‌లో ఉన్న కొత్త బస్టాండులో అన్ని వసతులు కల్పిస్తున్నా.. ప్రయాణికులు మాత్రం పాతబస్టాండును వదలడంలేదు. ఇలా విపరీతమైన రద్దీలోనే ప్రయాణ ప్రహసనాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం.

ఘనంగా ప్రారంభమైన ఉరుసు



సయ్యద్ సాదక్‌వల్లీ దర్గాలోని అంతర్భాగం

చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి ఉరుసు మహోత్సవంలో భాగంగా శనివారం తెల్లవారుఝామున 'గంధం' మహోత్సవం కార్యక్రమంతో మొదలైంది. ఆదివారం ఉరుసు వేడుకలు ఉదయం నుంచే ఘనంగా జరుగుతున్నాయి. మండల పరిధిలోని పలుగ్రామాల నుంచే కాకుండా కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన భక్తులతో దర్గా నిండిపోయింది. మొక్కులు తీర్చుకుంటున్న వారితో మానసిక అస్వస్థతతో బాధపడుతున్న వారితో దర్గా ప్రాంతం రద్దీగా మారిపోయింది. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు దర్గా పీఠాధిపతి సయ్యద్ జిలానీబాషా హుస్సేనీ తెలిపారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : నక్షత్రం **శ్రీ కృష్ణా :** గౌతమ్‌నంద, **లవ :** నేనేరాజు నేనేమంత్రి **సిద్ధేశ్వర :**జయ జానకీ నాయకా. **ఎఎస్ఆర్ :** లై

రైలుకింద పడి వ్యక్తి మృతి

రైల్వేకోడూరు గ్రామీణ : శెట్టిగుంట రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలపై రైలుకింద పడి ఆదివారం సర్వర్ సాహెబ్ అనే వ్యక్తి మృతిచెందినట్లు బంధువులు తెలిపారు. శెట్టిగుంట పంచాయతీ తురకపల్లెకు చెందిన సర్వర్ సాహెబ్ ఆదివారం కుటుంబ కలహాలతో కలతచెంది శెట్టిగుంట రైల్వేస్టేషన్‌కు సమీపంలో రైల్వేపట్టాలపై ఆత్మహత్య చేసుకున్నారన్నారు.



పభుత్వ నర్సరీలో పెంచుతున్న మొక్కలు

వర్షాలు కురిసేందుకు వాతావరణం అనుకూలిస్తోంది. ఇప్పుడిప్పుడే అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. పచ్చని ప్రకృతి కోసం అందరూ ముందుకు కదలాల్సిన తరుణమిదే. ఏడాది కిందట నాటిన మొక్కలు నేడు చెట్లుగా పెరిగాయని, నాటి కష్టం నేడు ఫలించిదని ఉదాహరణలు వల్లెవేస్తూ ప్రజలను చైతన్య చేయాల్సి క్షణాలివే.. ఈ క్రతువులో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి. కొన్నేళ్లుగా వారు చేస్తున్న శ్రమతో కొన్ని పాఠశాలల్లో హరితం వెల్లివిరిసింది. చిన్నారుల స్ఫూర్తి వాడవాడలా పాకి వీధులు సైతం పచ్చదనాన్ని పరుచుకుంటున్నాయి.



మొక్కలకు పాదులు తీస్తున్న విద్యార్థులు

వందే హరితం.. భవితకు ఛత్రం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం 'వనం-మనం'లోభాగాంగా మొక్కలు పెంపకానికి 120 రోజుల ప్రణాళికను నిర్దేశించింది. పచ్చదనాకి ప్రతి ఒక్కరూ పాదులు తీయాలని పిలుపునిచ్చింది. జిల్లాలోని అన్ని పాఠశాలలకు అవసరమైన రీతిలో మొక్కల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది ఒక్కో పాఠశాలకు వెయ్యి మొక్కలు తురాయి, వేస, జామ, నేరేడు ఇతర పండ్ల రకాల మొక్కలను అటవీశాఖ అధికారులు అందించారు. ఉపాధ్యాయులు ఈ మొక్కలను ప్రాంగణాల్లో నాటించారు.

విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో: ఓబులవారి పల్లె ఉన్నత పాఠశాల ఆవరణ విశాలమైంది. వనం-మనం, వనభారతి, జనహారతి కార్యక్రమంలో భాగంగా ఏడాదిగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి దుబాయి మొక్కలు, అటవీ వేప నాటి అవి పెద్దవిగా పెరిగే వరకు సంరక్షించారు. ఫలితంగా ఉన్నత పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండింది. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిగారివేణుగోపాల్‌స్వామి 2015 నవంబర్‌లో 400 మొక్కలను పాఠశాల ఆవరణ చుట్టూ నాటించారు. నేడవి పెద్ద చెట్లుగా మారి కంచెగా తయారయ్యాయి. ఈ మొక్కలను కొందరు విద్యార్థులు తీసుకెళ్లి సంరక్షిస్తున్నారు. అంతే కాకుండా పాఠశాల అభివృద్ధికి ఆ ప్రధానోపాధ్యాయులు సుమారు రూ.2 లక్షలు వరకు ఖర్చు చేశారు. పాఠశాలను బృందావనంగా తీర్చిదిద్దారు.

◆ ముక్కావారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 2016లో 'ఈనాడు' ఆధ్వర్యంలో మొక్కల పెంపకానికి శ్రీకారం చుడుతూ 200 మొక్కలను పిల్లలకు అందజేశారు. వాటిని



ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో పాఠశాల గదుల ముందు కుండీలలో పెంచుతున్న మొక్కలు

చిన్నారులు ఇళ్లకు తీసుకెళ్లి పెంచుతున్నారు.

◆ చిన్నఓరంపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు 100 మొక్కలను నాటి పెంచుతున్నారు. వాటి సంరక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రహరీ లేకుండా దాతల సహకారంతో పాఠశాల చుట్టూ కంచెను ఏర్పాటు చేసుకున్నారు.

◆ బి.పి.రాచపల్లెలో విద్యార్థులు, యువత పదేళ్లుగా స్థానిక పాఠశాల, ఆవరణలో మొక్కలు పెంచడం అలవాటు చేసుకున్నారు. ఇలా 150 మొక్కలు పెద్దవి చేశారు. వీరు క్రమం తప్పకుండా కొన్నేళ్లుగా పచ్చదనం మెరుగుకు కృషి చేస్తున్నారు.

◆ వైకోట ఉన్నత పాఠశాలలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 50 మొక్కలు నాటించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వాటిని పెంచుతున్నారు.



ముక్కావారిపల్లె ఉన్నత పాఠశాలలో గతంలో నాటిన మొక్కలు ప్రస్తుతం విద్యార్థులకు చల్లదనాన్ని ఇస్తున్నాయి



పాఠశాల ఆవరణలో రోడ్డుకు ఇరువైపుల బృందావనంగా పెరుగుతున్న మొక్కలు

భూఆక్రమణను అడ్డుకున్న దళితులు



అక్రమంగా చదును చేస్తున్న భూములను అడ్డుకున్న స్థానికులు, సీపీఐ నాయకులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : మండల పరిధిలో ఎక్కడ చూసిన భూఆక్రమణలే ఎక్కువగా ఉన్నాయి. పెద్దఓరంపాడు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1735లో ఉన్న కుంట భూమిని అక్కడ ఎస్టీకాలనీ వారు శ్మశానానికి ఉపయోగించుకుంటున్నారు. ఆ భూమిని శనివారం నుంచి మంగళవారం వరకు వరసగా నాలుగు రోజులు సెలవు రావడంతో కొందరు యంత్రాలు పెట్టి ప్రభుత్వ భూమిని చదును చేసే యత్నం చేశారు. స్థానిక ఎస్టీకాలనీ వాసులు ఆక్రమంగా చదును చేస్తున్న యంత్రాలను అడ్డుకున్నారు. వారికి మద్దతుగా సీపీఐ మండల కార్యదర్శి జ్యోతి చిన్నయ్య అక్కడకి వెళ్లి దళితులకు అండగా నిలిచారు. విషయాన్ని వెంటనే తహసీల్దార్ నరసింహులుకు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది భూఆక్రమణను అడ్డుకున్నారు

నంద్యాల సీటు గెలుస్తాం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి బలపరుస్తున్న శిల్పా మోహన్‌రెడ్డే గెలుస్తారని జడ్పీటీసీ సభ్యురాలు మారెళ్ల రాజేశ్వరి పేర్కొన్నారు. పట్టణంలోని వైఎస్ అతిథి గృహంలో ఆదివారం ఆమె పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్. రమేష్, మండల నాగేంద్ర, రవూఫ్ తదితరులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా నాయకులు ఎన్నికల సందర్భంగా నంద్యాల పట్టణంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాలలో ఎందుకు ఈ క్యాంటీన్లను పెట్టడంలేదని ప్రశ్నించారు. అధికారపార్టీ ఎన్ని ఎత్తులువేసినా ప్రజలు మాత్రం జగన్ పక్కనే ఉంటారని చెప్పారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకూడా జగన్‌కు తోడుగా నంద్యాలలో



పాదయాత్రికులకు స్వాగతం

ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.

జగన్ సీఎం కావాలని..: జగన్ ముఖ్యమంత్రి కావాలంటూ దువ్వూరు మండలం నల్లపురెడ్డిపేటకు చెందిన శ్రీనివాసులు రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి నాలుగురోజులక్రితం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ముప్పైమంది యువకులతో సాగుతున్న ఈయాత్ర ఆదివారం కోడూరుకు చేరుకుంది. ఈసందర్భంగా వైకాపా నాయకులు వారికి స్వాగతంపలికి ఆతిథ్యమిచ్చారు.

దళితుల హక్కుల కోసం పోరాటం



మాట్లాడుతున్న సీపీఐ ఏరియా కార్యదర్శి

చిన్నఓరంపాడు(ఓబులవారిపల్లె), న్యూస్‌టుడే : దళితుల హక్కు కోసం పోరాటం చేస్తామని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) నాయకులు పేర్కొన్నారు. చిన్నఓరంపాడు పాలకొండ్రాయ డిగ్రీ కళాశాలలో ఆదివారం డీహెచ్‌పీఎస్ నూతన కార్యవర్గాని ఎన్నుకున్నారు. మండల దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శిగా మూరముట్ల శంకరయ్యను, సహాయ కార్యదర్శిగా బలరామయ్య, మండల అధ్యక్షులుగా గుండాల సుబ్రమణ్యాం, ఉపాధ్యక్షులు కుప్పం నరసింహులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన సీపీఐ ఏరియా కార్యదర్శి చౌడవరం శంకరయ్య మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు, ఎస్సీ, ఎస్టీ దళిత విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇలా ఎన్నో సమస్యలతో వెనుకబడిన వారిపట్ల పోరాలు చేస్తామన్నారు. దళితులకు ఉన్న భూములను అధికారపార్టీ నాయకులు అక్రమించుకుంటూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గాదెల, బాలిరెడ్డిపల్లె, తిరుగుడు పల్లె, గోవిందంపల్లె, ముక్కావారిపల్లెలలో భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని పర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, పుల్లంపేట మండల కార్యదర్శి సులోచన, చిన్న, పెంచలయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

రైల్వేకోడూరు

వైభవంగా ముత్తుమారమ్మ జాతర

అరవపల్లె (నందలూరు), న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని అరవపల్లెలో ఉన్న ముత్తుమారమ్మ ఆలయంలో ఆదివారం జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయపద్ధతిలో అంబళ్లను తల మీద పెట్టుకొని ఆలయానికి వచ్చి అమ్మవారికి సమర్పించారు. మొక్కుబడులు చెల్లించి పూజలు చేశారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



చిన్ని కృష్ణుడు వేషంలో బాలుడు



కృష్ణుడుకి పూజలు



చిన్ని కృష్ణులతో గోపికల నృత్యాలు

ఓబిలి(పెనగలూరు),న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓబిలి స్కూల్‌టైమ్స్ ఆంగ్ల పాఠశాలలో ఆదివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో శ్రీ కృష్ణుడికి ఘనంగా పూజలు చేశారు. 17 మంది కృష్ణులు, 38 మంది గోపికలతో ఈ వేడుకలు నిర్వహించారు. బాలబాలికలు చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలతో చేసిన నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా అనే పాటకు కృష్ణులు, గోపికలు చేసిన ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిశంకర్ మాట్లాడుతూ తెలుగు పండుగ సంప్రదాయాలను విద్యార్థి దశ నుంచి చూపించాలనే లక్ష్యంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సర్దార్, ఉపాధ్యాయులు తిమోతి, పాలయ్య, బాబు, హరి, సుజాత, లక్ష్మీ, లోకేశ్వరి పాల్గొన్నారు.

పుల్లంపేట : మండల పరిధిలోని శ్రీకృష్ణ మందిరాలు జన్మాష్టమి వేడుకలకు ముస్తాబవుతున్నాయి. సోమవారం జరిగే వేడకల కోసం బావికాడపల్లె, పుల్లంపేట, సీతారాంపేట, అప్పయ్యరాజుపేట, కొత్తపేట తదితర గ్రామాల్లో ఆలయాలను సిద్ధం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయాల ప్రధాన అర్చకులు తెలిపారు. పుల్లంపేట భావనారుషి ఆలయంలో అఖండభజనా, ప్రత్యేక పూజలు, సాయంత్రం గ్రామోత్సవం తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.



17 మంది కృష్ణులు 38 మంది గోపికలతో యాజమాన్య ప్రతినిధులు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐ



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐలు

అప్పయ్యరాజుపేట(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని అప్పయ్యరాజుపేటలో శనివారం విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందిన ఘటనా స్థలాన్ని ఆదివారం సీఐ మురళీ పరిశీలించారు. ఆ స్థలంలో విద్యార్థులు తిరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదంపై స్థానికులను అడిగి తెలుసుకొన్నారు. గతంలోనూ ఇలాంటి ప్రమాదం జరిగిందని, అయితే అప్పట్లో విద్యార్థి ప్రాణాలతో బయట పడ్డారన్నారు. ప్రమాదమని తెలిసినపుడు సంబంధిత అధికారులతో తెలిపి పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్తు తీగలను తొలగిస్తాం



అప్పయ్యరాజుపేట గ్రామస్థులతో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈ చంద్రశేఖర్

అప్పయ్యరాజుపేట(పుల్లంపేట), న్యూస్‌టుడే: పాఠశాలపై వెళ్తున్న విద్యుత్తు తీగలను తొలగించి వేరే మార్గాన విద్యుత్తు సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో డీఈ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఓ విద్యార్థి విద్యుదాఘాతంతో మృతి చెందిన ఘటనా ప్రదేశాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. స్థానికులు ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేశారని ,అయినా స్పందన లేదని వారు ఆరోపించారు. గతంలోనూ విద్యుదాఘాతానికి గురై పలువురు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారన్నారు. శనివారం జరిగిన ప్రమాదంలో ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోగా మరో చిన్నారి ప్రాణాలతో బయటపడ్డారని పేర్కొన్నారు. స్పందించిన ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సత్వరం విద్యుత్తు లైన్‌ను మార్పు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల్లో మార్పులు జరగాలన్నారు. ఇలాంటివి ఎక్కడ ఉన్నా పరిష్కరించేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ సుబ్రమణ్యం, లైన్‌ఇన్‌స్పెక్టర్ శివయ్య, గ్రామపెద్దలు ముకరమ్, ముస్తాక్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉత్తమ మార్గాలు

ఈటమార్పురం(పెనగలూరు),న్యూస్‌టుడే: చదువుతోనే జీవితంలో ఉత్తమ మార్గాలలో పయనించవచ్చని ఎంఐఎస్ సమన్వయకర్త కాకి విజయ్ కుమార్, సీఆర్పీ బాదుషా పేర్కొన్నారు. ఆదివారం ఈటమార్పురం, తూర్పుపల్లి గ్రామాలలో బడిబయట పిల్లలను గుర్తించి వివరాలను ప్రభుత్వ యాప్ ఏపీ జెర్‌లో నమోదు చేశారు. 14 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులతో వారు మాట్లాడారు. ఎందుకు పిల్లలను పాఠశాలకు పంపడం లేదో అడిగి తెలుసుకున్నారు. చదువుకుంటే ఉద్యోగాలు ఎక్కడ వస్తున్నాయి అని ఓ విద్యార్థి తల్లి అడుగగ చదువు మంచి మార్గంలో నడిపించడానికి, వ్యాపారంలో మెలుకువలు తెలుసుకోవడంలో, మంచి నిర్ణయాలు తీసుకుని అమలు చేయడంలో విద్య ఎంతగానో ఉపయోగ పడుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న విద్యాశాఖ అధికారులు

వైభవంగా ముగిసిన మసెమ్మ తిరుణాల

చిట్వేలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కేఎస్ అగ్రహారానికే ప్రత్యేకమైన మసెమ్మ తిరుణాల నాలుగు రోజులుగా వైభవంగా జరిగింది. చివరి రోజైన ఆదివారం ఊరంతా సంబరాలు కోలాహలంగా జరిగాయి. విచ్చేసిన బంధువులతో ప్రతి ఇల్లూ కళకళలాడిపోయింది. మసెమ్మతల్లి దీవెనల కోసం, కోర్కెల ఊయల ఊగడం కోసం మండలంలోని పలు గ్రామ ప్రాంతాల నుంచే కాకుండా పక్క మండలాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్ల బండ్ల ఊరేగింపుతో మసెమ్మ తిరుణాల ముగిసింది.



మసెమ్మతల్లి మూలవిరాట్టు

నగరసంకీర్తనతో భక్తిభావన

పుల్లంపేట, న్యూస్‌టుడే: ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడానికే నగరసంకీర్తన చేపట్టామని ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త నరసింహకుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పుల్లంపేటలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో హిందూ ధర్మప్రచారక్ పరిషత్ భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నగరసంకీర్తన పుల్లంపేట పురవీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వాచారాలు, హిందూ సంప్రదాయాలను విస్మరిస్తున్న తరుణంలో తితిదే వారు మనగుడి కార్యక్రమాలను చేపట్టారన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.



పుల్లంపేటలో నగరసంకీర్తనలో పాల్గొన్న భక్తులు

లోక కల్యాణం కోసం లక్ష జప యజ్ఞం


జపయజ్ఞంలో పాల్గొన్న స్వామీజీలు, తదితరులు

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: లోక కల్యాణార్థం లక్ష జప యజ్ఞం నిర్వహించినట్టు పుట్లంపల్లి రామకృష్ణమిషన్ అధ్యక్షుడు స్వామి సుకృతానంద తెలిపారు. లక్ష జప యజ్ఞం ముగింపు వేడుకలు ఆశ్రమంలో ఆదివారం సాగాయి. ఊటి ఆశ్రమాధ్యక్షులు స్వామి రాఘవేశానంద స్వామి ముఖ్యప్రవచనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవ అంటే ప్రజాసేవ అని వివరించారు. జపయజ్ఞం వ్యక్తిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమాచార్యులు, బాలకాశ్రమ విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

రాయలసీమ బలిజ ఐక్య పోరాటసమితి శాంతిర్యాలీ


అంబేడ్కర్ విగ్రహం వద్ద రాయలసీమ బలిజ ఐక్య పోరాట సమితి సభ్యులు

నాగరాజు పేట(కడప), న్యూస్‌టుడే: ముద్రగడ పద్మనాభం చేపట్టిన పోరాటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు మద్దతు తెలపడం అభినందనీయమని రాయలసీమ బలిజ ఐక్య పోరాటసమితి నాయకుడు పత్తి చలపతి అన్నారు. ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ఈ సమితి సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బలిజల సంక్షేమం కోసం ముద్రగడ చేపట్టిన యాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం అన్ని కుల సంఘాలు ఆయనకు మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిత్య, రాఘవ, రవి, నరేష్, ముని, గౌస్, ఇస్మాయిల్, జబిన్, బబ్లు, ఎగువపల్లి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు


ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే: సృష్టిలో శ్రీకృష్ణుని రాజ్యస్థాపన త్వరలోనే జరుగుతుందని బ్రహ్మకుమారీ సుశీల అక్కయ్య అన్నారు. చిన్నచౌకులో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో అలరించారు. వారు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సుశీల అక్కయ్య శ్రీకృష్ణుని జయంతి ప్రాముఖ్యతను వివరించారు. యుగపురుషుడు 16వ కళా సంపూర్ణుడు, పురుషోత్తముడు శ్రీకృష్ణుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిదంపతుల కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న పండితులు

కడప సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీవిజయదుర్గాలయంలో ఆది దంపతుల కల్యాణం ఆదివారం ఘనంగా సాగింది. ప్రతినెల రెండో ఆదివారం విజయదుర్గాలయంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణం లోకకల్యాణార్థం సాగుతుంది. అందులో భాగంగా ఆదివారం ఆలయ ప్రధానార్చకులు ఫణిభూషణ శర్మ శాస్త్రోక్తంగా ఆది దంపతుల కల్యాణం జరిపించారు. ఆలయ నిర్వాహకులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఇది సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉద్యాన కార్యాలయానికి పచ్చదన శోభ

2016 ఏప్రిల్‌లో ఉద్యానశాఖ కార్యాలయం




ప్రస్తుతం పచ్చదనం విస్తరించిందిలా..

కార్యాలయానికి వచ్చామా, సాయంత్రం వరకు ఏదో ఒకటి చేశామా, నెలాపొద్దు జీతం తీసుకున్నామా.. అనే ధోరణిలో సాగిపోతుంటుంది చాలామంది అధికారుల ఉద్యోగపర్వం. అయితే మండల పరిధిలోని రాఘవరాజపురం చిన్నపొరంలో ఉన్న ఉద్యానశాఖ అధికారులుమాత్రం తమ శాఖకు తగ్గట్టుగానే కార్యాలయాన్నికూడా తీర్చిదిద్దుకున్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సుబ్బారెడ్డి అనే అధికారి పాడుబడిన కార్యాలయాన్ని బాగుచేయించి దానిచుట్టూ వివిధరకాల మొక్కలను పెంచారు. ప్రస్తుతం పనిచేస్తున్న రేణుకాప్రసాద్ వాటిని సంరక్షిస్తుండడంతో ఆశాఖ కార్యాలయంచుట్టూ ఇలా పచ్చదనం విస్తరించింది. అధికారులు, సిబ్బందికేకాక అక్కడికివచ్చే రైతులకుకూడా ఈ వాతావరణం ఆహ్లాదాన్ని పంచుతోంది.

- రైల్వేకోడూరు, న్యూస్‌టుడే

గునిపాటి సోదరుల మృతి తీరనిలోటు

మంత్రి గంటా శ్రీనివాసరావు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మాజీ ఎంపీ గునిపాటి రామయ్య, ఆయన సోదరుడు కేశవులు ఏడాది తేడాతోనే మరణించడం రైల్వేకోడూరు ప్రాంతంలో తీరని లోటని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్, గరికపాటి మోహన్‌రావుతో కలిసి పట్టణంలోని కేశవులు ఇంటికి విచ్చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. భార్య వెంకటలక్ష్మమ్మ, కుమారుడు చెన్నారాయుడిని ఓదార్చారు. గునిపాటి కుటుంబానికి తెదేపా ఎప్పుడూ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గునిపాటి కిరణ్ కుమార్, అతికారి వెంకటయ్య, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు జోగినేని మణి, గిద్దలూరు భాను ప్రకాష్ పాల్గొన్నారు.


కేశవులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి, ఎంపీ

కడపలో ఖాకీమార్క్!



- ఆరోపణలున్న అధికారులు, సిబ్బంది అడ్డదారిలో రాజకీయం
- పక్కాగా చర్యలు చేపట్టి పక్కనపెట్టినా పైరవీలతో విధుల్లోకి..
- 'లూప్‌లైన్' కింద సేవలకు సై.. నెమ్మదిగా కీలక పోస్టుల్లో చేరిక
- పాత కుర్చీలకే వెళ్లేందుకు చక్రం.. 'ఆదాయ' సాధనకు ప్రయత్నం

ఈనాడు, నిఘావిభాగం : రక్షణ విభాగంలో రాజకీయం ఎక్కువైంది.. జిల్లా పోలీసుశాఖలో పైరవీల పర్వం పెద్దఎత్తున సాగుతోంది.. ఉన్నతవర్గాల మంచితనాన్ని ఆసరాగా చేసుకుని, కిందిస్థాయి అధికారుల అండదండలు పక్కాగా సంపాదించుకుని అడ్డదారిలో చక్రం తిప్పుతుండడం అధ్వానంగా మారింది. అవినీతి ఆరోపణలతో విధులకు దూరమైనా, ఇప్పుడు తిరిగి 'లూప్‌లైన్' కింద సేవల్లోకి వచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలు కీలకంగా మారుతున్నాయి. వాస్తవానికి గత ఏడాదికాలం జిల్లా పోలీసుశాఖకు సంబంధించి గడ్డు సమయంగా చెప్పవచ్చు. అప్పట్లో జిల్లా ఎస్పీగా పనిచేసిన పీహెచ్‌డీ రామకృష్ణ తనదైన మార్కు పాలన సాగించారు. అక్రమార్కులు, అసాంఘిక శక్తుల ఆట కట్టించడంతో పాటు పోలీసుశాఖలోనూ ప్రక్షాళనకు దిగారు. అవినీతి ఆరోపణలున్న, అక్రమార్కులతో కుమ్మక్కైన అధికారులు, సిబ్బందిపై వేటేశారు. ఎక్కడికక్కడ లోతైన విచారణ చేపట్టడం.. ఆధారాల ఆధారంగా చెక్‌పెట్టుకుంటూ ముందుకెళ్లారు. అలా వేటుపడిన వారిలో 30 మందికి పైగా ఉండడం గమనార్హం. ఓ దశలో శాఖాపరమైన చర్యలు జిల్లాలో తీవ్రస్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. మట్కా నుంచి ఎర్రచందనం, బెట్టింగ్ వరకు ఇంటిదొంగల ఆనవాళ్లు ప్రస్ఫుటమైన ఉదంతాలు కోకొల్లలు. ప్రస్తుతం ఆయన బదిలీ కాగా.. కొత్త ఎస్పీగా అట్టాడ బాబూజీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన వచ్చినప్పటి నుంచీ పాలన పరంగా ప్రత్యేకత చూపేందుకు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా జిల్లాను పట్టిపీడిస్తున్న కీలక సమస్యలను పరిష్కరించే దిశగా పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ఇటీవల గల్ఫ్ బాధితుల కోసం బంధం యాప్‌ను అభివృద్ధి చేయడాన్ని తొలి అడుగుగా చెప్పవచ్చు. మరికొన్ని కొత్త కార్యక్రమాలకు బీజం వేస్తూనే.. పోలీసుల సంక్షేమానికి కృషిచేస్తున్నారు. అయితే కొత్తగా వచ్చిన అధికారులు 'పాత' లెక్కలను పట్టించుకోరని గ్రహించిన కొందరు సిబ్బంది తమపై పడిన వేటు నుంచి తప్పించుకునేందుకు వేట మొదలు పెట్టడం కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఆ కొందరు సిబ్బంది అడ్డదారిలో తిరిగి విధుల్లోకి వచ్చే దిశగా తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. గతంలో విధులకు తాత్కాలికంగా దూరమైన కొందరు అధికారులు, సిబ్బంది ప్రస్తుతం తిరిగి విధుల్లోకి రావడం గమనార్హం. ఇందుకు కొందరు పోలీసు అధికారులు పక్కాగా సహకారం అందిస్తుండడంతో వారు చెలరేగిపోతున్నారు. అయితే నేరుగా కాకుండా 'లూప్‌లైన్' సేవలకు తొలుత చేరువవుతుండడం గమనార్హం. ఆదాయ అవకాశం లేని విభాగాల్లోకి నెమ్మదిగా రావడం.. అక్కడ కొంతకాలం ఉన్న అనంతరం ప్రధాన పోస్టులకు వెళ్లే దిశగా పావులు కదుపుతున్నారు. మరి కొందరైతే ఏకంగా తాము గతంలో పనిచేసిన చోటుకే వెళ్లి చక్కబెట్టుకునే దిశగానూ చక్రం తిప్పుతున్న తీరు పక్కాగా బయటపడుతోంది. ప్రస్తుత అధికారులు ఆ వ్యవహారంపై పెద్దగా దృష్టి సారించకపోవడంతో సదరు సిబ్బంది ఆడిందే ఆట అన్నట్టుగా పరిస్థితి మారింది.

'ప్రత్యేక' కసరత్తు.. ఇక పోలీసుశాఖకు సంబంధించే కీలకంగా పనిచేస్తోన్న 'ప్రత్యేక' విభాగంలో అయితే సంగతి సరేసరి. ఇక్కడ కొందరు సిబ్బంది ఏళ్ల తరబడి పాతుకుపోయారు. వేరే కుర్చీలకు కూడా మార్పు లేకపోవడంతో వారు చెప్పిందే వేదంగా పరిస్థితి తయారైంది. ఇక్కడికి వచ్చే కొన్ని ఫిర్యాదులు, ప్రతికూల పత్రాలకు సంబంధించి వాస్తవాలను నిగ్గుతేల్చాల్సిన బాధ్యత సదరు సిబ్బందిపై ఉంటుంది. అయితే ఇందులోనే అడ్డగోలుగా కథ నడిపిస్తుండడం గమనార్హం. అయినవాళ్లకు సంబంధించి ప్రతికూల పత్రాలు వచ్చిన పక్షంలో వాటిని బుట్టదాఖలు చేసే దిశగా ప్రయత్నిస్తున్నారు. అలాకాని పక్షంలో సదరు వ్యక్తుల తప్పిదాలను తక్కువగా చూపి వాస్తవాలను మరుగుకు చేర్చే దిశగా ప్రయత్నిస్తుండడం తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. ఓ రకంగా సదరు వ్యక్తులు ఆ విభాగాన్నే శాసిస్తుండడం ఇక్కడ ప్రస్తావనార్హం. ఓ దశలో మొత్తం వ్యవస్థనే శాసించే స్థాయికి వారు వెళుతున్న తీరు నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా కనిపిస్తోంది. ఈ విభాగాన్ని పర్యవేక్షించే పెద్దలు సదరు వ్యవహారాలను పెద్దగా పట్టించుకోకపోవడంతో సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. ఇక్కడ కేవలం ఆ కొందరు సిబ్బందే కాదు.. క్షేత్రస్థాయిలో ఉన్న వారిదీ అదే పరిస్థితి.. కాసులవేటకు దిగుతూ ఎర్రచందనం కేసుల్లో ఉన్న వారికీ నిరభ్యంతర పత్రాలు ఇచ్చి దేశాలు దాటిస్తున్న తీరు వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా పరిణమిస్తోంది. మొత్తంగా తప్పులను దునుమాడాల్సిన స్థితిలో వాటినే వెనకేసుకొచ్చేలా సమస్య ఏర్పడుతుండడం ఇబ్బందికరంగా కనిపిస్తోంది. దీనిపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం కన్పిస్తోంది.

కంటి'పాప'లు.. కన్నీటి చారికలు

(మొదటిపేజీ తరువాయి) ఆలోచించివుంటే పరిస్థితి మరోలా ఉండేది. మన జిల్లాలో ఇటీవలకాలంలో భర్తల చేతిలో భార్యలు ప్రాణాలు పోగొట్టుకుంటున్న సంఘటనలు కలవరపెడుతున్నాయి. ఆదివారం మైలవరం మండలం దొమ్మరనంద్యాల గ్రామంలో కటుంబ కలహాలతో భార్యను గొడ్డలితో కర్కశంగా నరికి చంపిన భర్త ఉదంతం అందర్నీ కలచివేసింది.

కుటుంబ కలహాలే ప్రధాన కారణం.. ఇటీవల కడప జిల్లాలో జరిగిన వరుస ఘటనలను పరిశీలిస్తే ప్రధానంగా కుటుంబ కలహాలే హత్యలకు దారితీసినట్టు ప్రస్ఫుటమవుతోంది. దంపతుల మధ్య చిన్న చిన్న తగాదాలే ముదిరి హత్యలకు దారితీయడం గమనార్హం. గత జులై 5న తాడిపత్రిలో భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలను చంపేసి, తానూ ఆత్మహత్య చేసుకున్నాడు ఓ తండ్రి. వివాహేతర సంబంధాల వల్ల అనేక కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి. కొండాపురం మండలం ఏకలవ్యనగర్‌లో భార్యపై అనుమానంతో భర్త ఆమెను హత్యచేసి, చిత్రావతి నదిలో పాతిపెట్టిన ఘటన ఏడాది తర్వాత తెలిసింది.

నామమాత్రంగా కుటుంబ సమస్యల పరిష్కార కేంద్రాలు.. కొన్ని కుటుంబాల్లో మహిళలు ఎన్నో ఆంక్షలు, అడ్డంకులు ఎదుర్కోవలసి వస్తోంది. వ్యక్తి స్వేచ్ఛకు అవకాశం లేకుండా పోతోంది. మహిళల ఆకాంక్షలకు, ఆలోచనలకు విలువలు ఉండకపోగా వారి మీద వివిధ స్థాయిల్లో హింసకు గురవుతున్నారు. చిన్న చిన్న తగాదాలతో విడిపోయేందుకు వస్తున్న దంపతులకు సర్దిచెప్పేందుకు కుటుంబ సమస్యల పరిష్కార కేంద్రాలను ఏర్పాటుచేశారు. అయితే నేడు సమాజంలో వాటి పాత్ర నామమాత్రంగా ఉంటోంది. పోలీసులు కల్పించుకుని భార్యాభర్తలతో విడివిడిగా మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తే చిన్న తగవులు హత్యల వరకూ వెళ్లవని వ్యక్తిత్వవికాస నిపుణులు సూచిస్తున్నారు.

టీవీ, సీరియళ్ల ప్రభావం ఎక్కువగా ఉంటోంది



ప్రస్తుత సమాజంలో టీవీ, సీరియళ్ల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. భార్యాభర్తల మధ్య నిజమైన ప్రేమ ఉంటే చంపాలన్న ఆలోచన రాదు. మానవ సంబంధాలు బలంగా ఉండాలంటే దంపతులు కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలి. ప్రేమ, అనురాగం, ఆప్యాయత ఉంటే ఆ కుటుంబంలో అన్యోన్యత ఉంటుంది.

- పోకాల సుబ్బారెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

ఒకరి మీద మరొకరికి నమ్మకం ఉండాలి

దంపతుల మధ్య నమ్మకం, ప్రేమ, ఒకరి పట్ల మరొకరికి గౌరవం ఉండాలి. సమస్యలను దాచిపెట్టడం, అనుమానం, పెత్తనం చెలాయించడం వంటివి దంపతుల మధ్య గొడవలకు ప్రధాన కారణం. క్షణికావేశానికి లోనై చంపుకోవడం సమస్యకు పరిష్కారం కాదు. పిల్లల గురించి ఆలోచిస్తే హత్యలు, ఆత్మహత్యలకు చోటుండదు.

- బి.ఉమామహేశ్వరరెడ్డి, గ్రామీణ సీఐ, జమ్మలమడుగు.

అక్కెంగుండ్ల కొండల్లో అవినీతి అనకొండలు!



నాటేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్తు స్తంభాలు

(మొదటిపేజీ తరువాయి) సృష్టిస్తున్నాయి. జిల్లా చివరన ఉండడంతో పర్యవేక్షణ అరకొరగా మారడం, ఇదే అదనుగా రెవెన్యూవర్గాలు చక్రం తిప్పడంతో వేలాది ఎకరాల భూమి అక్రమార్కుల పరమైపోయింది. బినామీ పేర్లతో దిగమింగేయడంతో ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లి గ్రామాల పరిధిలో ఈ భూమాయాజాలం నెలకొంది. ఇక్కడ అక్కెంగుండ్ల గ్రామం కేవలం రెవెన్యూ రికార్డుల్లో మాత్రమే కన్పిస్తోంది. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఆనవాళ్లూ లేవు. కారణం.. వందేళ్ల ఏళ్ల క్రితం ఆ గ్రామంలో వింతవ్యాధి వ్యాపించడంతో చాలామంది గ్రామస్థులు మరణించారు. భయంతో మిగిలినవారు ఊరు ఖాళీచేసి వేరే ప్రాంతాలకు వెళ్లిపోయారు. ప్రస్తుతం అక్కడ ఎలాంటి ఆధారాలూ లేవు. కేవలం రెవెన్యూ రికార్డుల్లో మాత్రమే అది బతికి కన్పిస్తోంది. అలాంటి అక్కెంగుండ్ల పరిధిలో సర్వేనెం.192లో 7019.84 ఎకరాల భూమి ఉన్నట్టు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో 1571.78 ఎకరాల భూమిని నష్టపరిహారం కింద ప్రత్యామ్నాయ ప్రాంతంలో అడవి అభివృద్ధి పథకంలో భాగంగా 11.09.2006లో రెఫరెన్స్ నంబరు.ఎ.323/2006 ద్వారా అటవీశాఖ అధికారులకు అప్పగించారు. అలా అటవీశాఖకు ఇచ్చిన భూముల్లో 1 నుంచి 7 విడతల భూపంపిణీలో 2004-2014 మధ్యకాలంలో 113, 114 సర్వేనంబర్లలో 40.04 ఎకరాల మేర ఇచ్చినట్టు రెవెన్యూవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకు సంబంధించి అడంగల్ పహాణీ, ఫసలీ ఉన్నట్టు స.హ.చట్టం సమాచారం కింద రెవెన్యూవర్గాలు వివరించాయి. అయితే ఇక్కడే ఐదు సర్వే నంబర్లకు సంబంధించి 78.02 ఎకరాల భూమి 2007 డిసెంబర్ 12వ తేదీ నాటికి ప్రభుత్వ భూమిగా నమోదై, రిజిస్టర్ చేయడానికి వీలుకాదన్నట్టు సంబంధిత రిజిస్టర్ కార్యాలయంలో నమోదై కనిపిస్తోంది. అదే భూమి 03.04.2008 నాటికి ప్రభుత్వ భూమి కాదని.. రిజిస్ట్రేషన్‌కు అనుమతివ్వాలంటూ రెవెన్యూవర్గాలు కోరడం, ఆ మేరకు ఇక్కడ అనుమతి మంజూరు చేయడం మాయాజాలానికి పరాకాష్ఠగా మారింది.

మునకకూ ఇచ్చారు.. వాస్తవానికి 2000లో అప్పటి కలెక్టర్ అక్కెంగుండ్ల పొలంలోని 683.43 ఎకరాల భూమిని తెలుగు గంగ ప్రాజెక్టు మునక నిర్వాసితులకు ఇస్తామని ప్రకటించారు. అందుకు సంబంధించి రెఫరెన్స్ నెం.ఇ6/7575/99 తేది: 18.07.2000లో వెలువరించారు. ఆ సర్వే నంబర్లు, విస్తీర్ణం మొదలైన అన్ని వివరాలను జిల్లా మొత్తంగా మండలాలు, గ్రామాల వారీగా ప్రకటించారు. అయితే ఇక్కడే కథ అడ్డం తిరిగింది. ముంపు నిర్వాసితులకు సంబంధించి కేవలం సరిహద్దుల కింద నాటిన రాళ్లు మాత్రమే ప్రస్తుతం ఇక్కడ కనిపిస్తున్నాయి. అంతకు మించి ఎలాంటి జనం ఇక్కడ లేరు. అయితే ఇదే అక్రమార్కులకు కలిసివచ్చింది. అడ్డగోలుగా చక్రం తిప్పి భూకుంభకోణానికి తెరతీయడం ఆరంభమైంది. ఇక్కడ ప్రస్తుతం అనేక మంది బడాబాబులు కొలువుదీరారు. ఒక్కొక్కరు 200 నుంచి 500 ఎకరాల వరకు ఆధీనంలో ఉంచుకుని సాగుచేసుకుంటుండడం గమనార్హం. ఒక్కో ప్లాటు 200-300 ఎకరాల మేర కనిపిస్తోంది. చుట్టూ కంచె ఏర్పాటు చేసుకుని సాగు చేపడుతున్నారు. ఉద్యాన పంటలే ఎక్కువ సాగులో ఉన్నాయి. ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, హైదరాబాద్ ప్రాంతాల వారు ఇక్కడ ఆధిపత్యం చూపుతున్నారన్నది సుస్పష్టం. ముఖ్యంగా ఈ వ్యవహారంలో కొందరు రాజకీయ పెద్దలు ప్రధాన భూమిక పోషించడం గమనార్హం. కడప జిల్లాకు చెందిన ఓ రాజకీయ నేత బంధువు ఇందులో తలపండిపోయారు. ఆయన దశాబ్దం క్రితమే పాగా వేయగా.. ఇప్పుడు అన్ని చోట్లా ఆయన ఆనవాళ్లే కనిపిస్తున్నాయి. కనీసం 2 నుంచి 4 చోట్ల భూములు కలిగి ఉన్నారన్నది బహిరంగ రహస్యం. ఇక హైదరాబాద్‌కు చెందిన కేంద్ర మాజీమంత్రి బంధువులు ఈ వ్యవహారంలో 'కింగ్ మేకర్లు'గా మారారు. వీరేకాదు.. కడప నగరానికే చెందిన ఓ ఆసుపత్రి అధినేత ఆక్రమణల వ్యవహారంలో చక్రం తిప్పారన్నది కళ్ల ముందే కనిపిస్తోంది. చిన్న, సన్నకారు రైతుల కింద చూపి ఒక్కొక్కరు 2 నుంచి 5 ఎకరాల చొప్పున పట్టాలు పొందినట్టు రికార్డుల్లో పొందుపరిచారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వందల ఎకరాలు ఒకే కంచె ఆధీనంలో కనిపిస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తేనే బినామీల పర్వం సాగుతోందన్నది స్పష్టమవుతుంది.

పేరు చెప్పి పాగా.. ఇక్కడ బినామీ పేర్లతో ఎక్కువ మేర భూమిని ఆక్రమించేయడం ఓ ఎత్తయితే.. మాజీ సైనికుల మాటున చేజిక్కించుకున్న తీరు తీవ్ర విమర్శలకు కారణమవుతోంది. దేశ సరిహద్దులో ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించే సైనికులకు అనంతరం ఉపాధికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం 5 ఎకరాల డీకేటీ భూమిని అప్పగించడం పరిపాటి. కాశినాయన మండలంలో అలా దేశం కోసం పోరాడిన సైనికులు చాలా మంది ఉన్నారు. అలాంటి వారికి కొన్ని భూములు స్థానికంగా కేటాయించినట్టు అధికారులు రికార్డుల్లో చూపారు. అయితే ఎవరెవరికి కేటాయించారన్న దానిపై స్పష్టత ఇవ్వకపోగా.. భూములన్నీ వారికే ఇచ్చేసినట్టు చూపడం ఇక్కడ అనుమానాలకు తావిస్తోంది. చివరకు డీకేటీ పట్టాలు ఎవరెవరికి ఇచ్చారన్న దానిపైనా సమాచారమివ్వలేని పరిస్థితిలో అధికారులు ఉండడాన్ని బట్టి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా ఈ రెండు గ్రామాల్లోనే 2 వేల ఎకరాలకు పైగా భూమి పక్కదారి పట్టడం విమర్శనాత్మకమైంది. రూ.కోట్ల విలువ చేసే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులు చేజిక్కించుకుని పెత్తనం చెలాయిస్తున్న తీరు పక్కాగా ప్రస్ఫుటమవుతోంది. ఆయా భూముల వద్ద ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవడం.. ఎవరైనా అటుగా వచ్చినా, ప్రశ్నించినా దాడులకు దిగుతుండడం వారికే చెల్లింది. మాఫియాను తలపించే రీతిలో ఈ ప్రాంతం ఇప్పుడు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఆక్రమణల దాడి తట్టుకోలేక ప్రస్తుతం అటవీవర్గాలు తమ భూమి చుట్టూ కందకాలు తవ్వుకుంటున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. 'ఈనాడు-ఈటీవీ' లోతైన పరిశోధనలో వాస్తవ పరిస్థితులు బహిర్గతమయ్యాయి. ప్రభుత్వానికి పెనుసవాలు విసురుతున్న ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం కనిపిస్తోంది. ప్రత్యేక విచారణకు ఆదేశిస్తే అక్రమాల ఆనుపానులు పక్కాగా బహిర్గతమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆ దిశగా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

లోతుగా అధ్యయనం

- బాబూరావునాయుడు, జిల్లా కలెక్టర్

కాశినాయన మండలంలో భూవ్యవహారంపై లోతుగా అధ్యయనం చేస్తాం. అక్కెంగుండ్ల, సావిశెట్టిపల్లి పరిధిలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో వాస్తవాలను విచారిస్తాం. సంబంధిత అధికారులతోనూ చర్చించి అసలేం జరిగిందన్న దానిపై వివరాలు రాబడతాం. తప్పు జరిగితే తప్పక చర్యలుంటాయి. ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు. జిల్లాలో భూఅక్రమాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇప్పటికే ప్రత్యేక కసరత్తు చేస్తున్నాం. త్వరలోనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

నిఘా నీడలో జిల్లా

(మొదటిపేజీ తరువాయి) కేసులను సీసీ కెమెరాల ద్వారా పోలీసులు సులువుగా పరిష్కరిస్తున్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల ద్వారా కడప పోలీసులు మంచి కేసులను ఛేదించడంతో డీజీపీ సాంబశివరావు అవార్డును అందచేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లోనే సీసీ కెమెరాలున్నాయి. అన్ని ప్రాంతాల్లో ఇవి ఉండేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రధాన నగరాలు, పట్టణాలతో పాటు, జన సంచారం ఎక్కువగా ఉండే మండల ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 1100 నుంచి 2000 వరకు వీటిని ఏర్పాటు చేస్తారు. దీనికి సంబంధించిన నిర్వాహకులు రెండు రోజుల క్రితం కడప డీఎస్పీ కార్యాలయానికి వచ్చి అధికారులతో చర్చించి వెళ్లారు. నేడే, రేపో పనులు ప్రారంభించే అవకాశం ఉంది.

కమాండ్ కంట్రోల్.... జిల్లాలో ఏర్పాటుచేయనున్న 2 వేల సీసీ కెమెరాలకు సంబంధించిన కమాండ్ కంట్రోల్ గదిని కడపలో ఏర్పాటుచేయనున్నారు. ఇప్పుడున్న కంట్రోల్‌గది మాదిరిగా ఇది ఉండదు. సినిమా థియేటర్‌లో తెర ఎలా ఉంటుందో అదేవిధంగా అతి పెద్ద తెరను ఏర్పాటుచేస్తారు. అంత పెద్ద తెర పట్టేందుకు కావాల్సిన గది కోసం అధికారులు అన్వేషిస్తున్నారు. రెండు వేల కెమెరాలను దీనికి అనుసంధానం చేస్తారు. ఉదాహరణకు పులివెందులలో ఏదైనా ఘటన జరిగితే దానికి సంబంధించిన దృశ్యాలను కడప ఉండే చూడొచ్చు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో జరిగిన ఘటనలు కూడా కడపలో ఉండి చూసే అవకాశం ఉంటుంది. ఏ శాఖకు చెందిన ఘటనలైనా చూసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. రెవెన్యూశాఖకు సంబంధించిన దృశ్యాలను కూడా తిలకించొచ్చు. ఫలితంగా ఎవరు తప్పు చేశారు..? నిందితులు ఎవరు..? అసలు ఏమి జరిగిందో తెలుసుకునేందుకు వీలుగా ఉంటుంది. ఈ వ్యవస్థ పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఎంతో మేలు చేస్తుంది.

ఎన్నికల దృష్ట్యా.. మరో రెండేళ్లలో ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల దృష్ట్యా కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిసింది. జిల్లా మొత్తం పూర్తిగా నిఘా నీడలోకి రానుంది. ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో తెలుసుకోవచ్చు.. చూడవచ్చు. దీనివలన అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు వీలవుతుంది.

పుట్టగొడుగుల పెంపకంతో పలువురు ఉపాధి

కేవీకే ఆధ్వర్యంలో 3వేల మందికి శిక్షణ

చిరుపెట్టుబడి.. ఘనమైన రాబడి

నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తూ.. అవసరమైన ప్రోత్సాహం అందిస్తోంది. యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. చిన్నచిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నారు. జిల్లాలో కొంతమంది యువత పుట్టగొడుగుల పెంపకం చేపట్టి ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.





కడప ఇందిరానగర్‌లో పుట్టగొడుగులను పెంచుతున్న నాగవేణి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : పుట్టగొడుగుల పెంపకం నిరుద్యోగ యువత, గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. గతంలో ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి రావడంతో అధిక ధరలు చెల్లించాల్సి వచ్చేది. ప్రస్తుతం స్థానికంగానే తక్కువ ధరకు లభిస్తున్నాయి. జిల్లాలో ఊటుకూరు కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సహకారంతో పలువురు పుట్టగొడుగులు పెంపకం చేపట్టి ఉపాధి పొందుతున్నారు. ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లభిస్తుండడంతో పలువురు ముందుకు వస్తున్నారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అవసరమైన సహకారం అందిస్తున్నారు. మహిళలకు, యువతకు శిక్షణ ఇస్తున్నారు. వారిలో నైపుణ్యం పెంచుతున్నారు. కొద్ది మొత్తంతో ఉన్న స్థలంలోనే తక్కువ సమయంలో ఆదాయం చేతికి అందుతుండడంతో ఎక్కువ మంది దృష్టిసారిస్తున్నారు. పుట్టగొడుగుల పెంపకానికి అవసరమైన విత్తనాలను హైదరాబాద్, బెంగళూరు, ఒంగోలు నుంచి తెప్పిస్తున్నారు. కిలో విత్తనాలు రూ.80తో కొనుగోలు చేస్తున్నట్లు పెంపకందారులు తెలిపారు. కిలో విత్తనాలకు పది కిలోల వరకు పుట్టగొడుగులు వస్తాయని చెప్పారు. వీటికి పెట్టుబడి కూడా తక్కువ కావడం, మంచి ఆదాయం ఉండడంతో పలువురు ముందుకు వస్తున్నట్లు కేవీకే శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇప్పటి వరకు 3 వేల మంది యువతీ యువకులకు, ఔత్సాహిక వ్యాపారులకు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న మిల్కీ పుట్టగొడుగులు

ఆదర్శ మహిళలకు ప్రోత్సాహం

పుట్టగొడుగుల పెంపకంలో ఆదర్శంగా ఉండే మహిళలకు రాయితీలు ఇవ్వడానికి కృషి చేస్తున్నాం. ఆ రంగంలో ఉన్న వారికి ఇప్పటికే ఉద్యానశాఖ ద్వారా రాయితీలు ఇవ్వాలని కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రాగానే రుణాలు అందిస్తాం. నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రామీణ ప్రాంతాల మహిళలను ప్రోత్సహించడానికి కృషి చేస్తాం.

- వేంకటేశ్వర్‌రెడ్డి, ఉద్యానశాఖ ఏడీ

రాయితీ రుణాలు అందించాలి



పుట్టగొడుగుల పెంపకం మంచి ఆదాయాన్ని ఇస్తోంది. రూ.20వేలు ఖర్చు చేసి ఉన్న చిన్న ఇంటిలో పరిశ్రమ ఏర్పాటు చేశా. నెలకు రూ.8 వేల వరకు ఆదాయం వస్తోంది. కుటీర పరిశ్రమను మరింత విస్తరించాలని ఆసక్తి ఉన్నా ఆర్థిక సమస్య అడ్డుగా ఉంది. అధికారులు రాయితీ రుణాలు అందిస్తే పలువురికి ఉపాధి కల్పించినవారవుతారు. ఆర్థికంగా రాణించడానికి వీలుంటుంది. విత్తనాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉంచితే ఖర్చులు ఇంకా తగ్గుతాయి.

- కొండమ్మ, ఇందిరానగర్

ఇంటి వద్దనే ఉంటూ ఉపాధి



ఇంటి వద్దనే ఉంటూ పుట్టగొడుగుల పెంపకం చేపట్టి ఉపాధి పొందుతున్నా. పరిశ్రమ ఏర్పాటుకు రూ.10 వేలు ఖర్చుచేశా. కేవీకే వారు ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం నాలో ఉత్సాహం నింపింది. ఉత్పత్తి చేసిన వాటికి మార్కెట్ ఉంటుందో లేదో అని మొదట భయంగా ఉండేది. పరిశ్రమ ఏర్పాటు చేసిన తర్వాత పుట్టగొడుగులు ఏ రోజుకు ఆరోజు పూర్తిగా అమ్ముడుపోతున్నాయి. నెలకు రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఆదాయం వస్తోంది.

- నాగవేణి, ఇందిరానగర్

పలువురు ఉపాధి పొందుతున్నారు



వ్యవసాయంతో పాటు ఇతర అనుబంధరంగాలపై రైతులు దృష్టి సారించేలా చేయాలన్నదే ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లక్ష్యం. ఇందులో భాగంగానే తాము పుట్టగొడుగులప పెంపకంపై గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు, నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 50 మంది వరకు కుటీర పరిశ్రమగా పుట్టగొడుగుల పెంపంకం ఏర్పాటు చేశారు. ఆర్థికంగా రాణిస్తున్నారు.

- వీరయ్య, కేవీకే సమన్వయకర్త

మన వాతావరణానికి అనుకూలం



మన వాతావరణానికి పుట్టగొడుగుల పెంపకం ఎంతో అనుకూలం. ముఖ్యంగా చలికాలంలో వీటి దిగుబడి ఎక్కువగా ఉంటుంది. కుటీర పరిశ్రమగా చేపట్టిన వారికి మంచి ఆదాయం వచ్చింది. జిల్లాకు మిక్కి పుట్టగొడుగుల పెంపకం అనుకూలం. మంచి దిగుబడితో పాటు మార్కెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది ఉండదు. వినియోగదారులకు కూడా తక్కువ ధరకు లభిస్తాయి. తాజా పుట్టగొడుగులు అందుతాయి.


- రంజిత, కేవీకే శాస్త్రవేత్త

కలసపాడులో పుట్టగొడుగుల పెంపకం చేపట్టిన కె.రాజా



సాగు ఖర్చులు తక్కువ

నాణ్యమైన దిగుబడులు



కషాయాల తయారీలో నిమగ్నమైన రైతు

కషాయాలు సొంతంగా చేస్తున్నా

ప్రకృతి హితం.. సురక్షితం

పంట దిగుబడులు పెరగాలన్నా ఆశతో విచక్షణా రహితంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో భూమి నిస్సారమవుతోంది. తెగుళ్లు, పురుగులు ఎక్కువై దిగుబడులు తగ్గిపోతున్నాయి. సాగు ఖర్చులు పెరిగి ఆదాయం రాని పరిస్థితి. వ్యవసాయం నష్టాల బాటలో సాగుతోంది. ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయి. దీన్ని అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఇందులో భాగంగానే జిల్లాలో క్లస్టర్లు ఏర్పాటు చేశారు. రైతులకు శిక్షణ ఇచ్చారు. కషాయాల దుకాణాలు, గోమూత్ర గుంతల ఏర్పాటుకు రాయితీ ఇస్తున్నారు. రైతుల్లో కొంతవరకు చైతన్యం వచ్చింది. ప్రకృతి సాగు వైపు అడుగులు వేస్తున్నారు. సత్ఫలితాలు సాధిస్తున్నారు.

పెండిమర్రి, న్యూస్‌టుడే : జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 77 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారు. 2016 జనవరి నుంచి తొమ్మిది మండలాలు, 10 క్లస్టర్ల పరిధిలో 50 గ్రామాలను, ఖరీఫ్‌లో 27 మండలాల్లో 27 గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో ప్రకృతి సాగుపై రైతుల్లో చైతన్యం నింపారు. జిల్లా వ్యాప్తంగా 77 గ్రామాల పరిధిలో 9,600 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగైనట్లు అధికారుల గణంకాలు తెలుపుతున్నాయి. రాబోయే నాలుగేళ్లలో మొత్తం సాగులో 70 శాతం పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు అంటున్నారు.

* పెండ్లిమర్రి క్లస్టర్ పరిధిలో చెన్నంరాజుపల్లె, తిప్పరాజుపల్లె, పెండ్లిమర్రి, చీమలపెంట, కొత్తగిరియంపల్లె గ్రామాల పరిధిలో గతేడాది ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ గ్రామాల పరిధిలో కూరగాయలు, పూలు, నిమ్మతోటలు, వేరుసెనగ, శనగ పంటలు సాగు చేస్తున్నారు. పచ్చిరొట్ట, పశువుల ఎరువు, వేప, కానుగ పిండి, కషాయాలు వినియోగిస్తున్నారు. రసాయన, పురుగు మందులు పూర్తిగా తగ్గించారు. పొలాల వద్దనే సొంతంగా కషాయాలు తయారు చేసుకుని వినియోగిస్తున్నారు. దీంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు.

పందిరి బీర తోట



రైతుల్లో మంచి స్పందన

సీఆర్పీగా ఆరునెలల నుంచి తిప్పరాజుపల్లె గ్రామంలో పనిచేస్తున్నా. ప్రకృతి వ్యయసాయం చేసినవారు పంట దిగుబడులు, సాగు ఖర్చులు అంచనా వేసుకుని ప్రకృతి సాగు మేలంటున్నారు.



- రామకృష్ణ, సీఆర్పీ

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే పంటకు అవసరమైన కషాయాలు సొంతంగా తయారు చేస్తున్నా. ఖరీఫ్‌లో ఎకరం పొలంలో మిరప సాగు చేశా. పది బస్తాల అముదం పిండి వేశా. పురుగులు, తెగుళ్ల నివారణకు కషాయాలు తయారు చేసి పిచికారి చేశా. దిగుబడులు మార్కెట్‌కు తరలించి విక్రయించగా రూ.1.20 లక్షల ఆదాయం వచ్చింది. పంట బాగుందని పలువురు రైతులు చూడటానికి వచ్చారు. సాగు ఎలా చేశావని, కషాయాల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు.

- డి.కొండారెడ్డి, పెండ్లిమర్రి మండలం

పందిరి బీర సాగు చేస్తున్నా



ఏడేళ్ల నుంచి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నా. అయిదేళ్లుగా పందిరి బీర, మల్లెపూలు, వేరుసెనగ, శనగ, కూరగాయలు సాగు చేస్తున్నా. కషాయాలు సొంతంగా తయారు చేస్తూ దుకాణం నిర్వహిస్తున్నా. ఇతర రైతులకు విక్రయిస్తున్నా. ఆసక్తి ఉన్నవారికి కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్నా. 50 రోజుల కిందట 60 సెంట్ల పొలంలో పందిరి బీర సాగు చేశా. కాయలు నాణ్యంగా ఉండడంతో మార్కెట్‌లో మంచి ధర వస్తోంది. ఇప్పటి వరకు రూ.21 వేల ఆదాయం వచ్చింది. ఇంకా పంట కాలం 40 రోజులు ఉంది. అన్ని ఖర్చులు పోను రూ.60 వేలకు పైగా ఆదాయం వస్తుంది.

- ఎం.గంగిరెడ్డి, యువరైతు, చెన్నంరాజుపల్లె

ఒక ఆవు ఉంటే చాలు



ఒక ఆవును పెంచుకుంటే పాల విక్రయంతో ఆదాయం వస్తుంది. పేడ, మూత్రం ద్వారా పది ఎకరాల పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేయవచ్చు. ఆవు మూత్రంతో కషాయాలు తయారు చేసి పొలంలో పారించడం, పంటకు పిచికారి చేయడం వల్ల తెగుళ్ల, పురుగులను నివారించవచ్చు. ప్రకృతి సాగుపై రైతుల్లో మంచి స్పందన వస్తోంది. జిల్లాలో ప్రస్తుతం 77 గ్రామాల్లో సాగు చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపనున్నారు.

- మజీద్‌అహ్మద్, డీపీఎం, ప్రకృతివ్యవసాయ విభాగం

సాగు ఖర్చులు తగ్గాయి



ఖరీఫ్‌లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఎకరం విస్తీర్ణంలో మిరప సాగు చేశా. సత్తువ కోసం రసాయన ఎరువులు వాడలేదు. 20 బస్తాలు అముదపు పిండి వేశా. కషాయాలు సొంతంగా తయారు చేసుకుని పిచికారి చేశా. ఆశించిన మేరకు దిగుబడులు వచ్చాయి. మిరప కాయలకు ధర ఉండడంతో రూ.1.27 లక్షల ఆదాయం వచ్చింది. ఇదే గ్రామంలో కొందరు రైతులు రసాయన ఎరువులు, పురుగు మందులు వాడి మిరప సాగు చేశారు. తెగుళ్లు, చీడపీడలు ఆశించడంతో తోటలు దెబ్బతిన్నాయి. సాగు ఖర్చులు దక్కని పరిస్థితి నెలకొంది. వారితో పోల్చుకుంటే ప్రకృతి వ్యవసాయం లాభదాయకంగా ఉంది.

- టి.మల్లేశ్వరుడు, తిప్పరాజుపల్లె

చింతకొమ్మదిన్నె మండలం బయనపల్లెలో ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన వంగ తోట

ప్రకృతి వ్యవసాయపద్ధతిలో సాగు చేసిన మిరపతోట



శ్రీకృష్ణుడు.. ఆనంద స్వరూపుడు. లీలా సర్వ గుణ సంపన్నుడు. మహిమాన్వితుడు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేయడం కోసం భూమిమీద అవతరించిన పరమాత్ముడు. ప్రాణం ఉన్న ప్రతి జీవికి హృదయం, మనసు ఉంటుందని, జీవుల పుట్టుకలో తారతమ్యాలే తప్ప జన్మలో కాదని చాటిచెప్పిన వ్యక్తి. పరిపూర్ణ అవతార పురుషుడు. యుగాలు గడిచినా నేటికీ భక్తుల చేత నిత్య నీరాజనాలు అందుకుంటున్నారు. ధర్మాన్ని అనుసరించిన దైవం. నేడు కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రత్యేక కథనం.

కృష్ణం వందే జగద్గురుమ్



గీత నేర్చుకో.. రాత మార్చుకో

పరమ పావనం శ్రీకృష్ణ నామం

నేడు కృష్ణాష్టమి పండుగ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే

జిల్లాలో జగద్గురు శ్రీకృష్ణుడి పుణ్యక్షేత్రాలు ఎన్నో ఉన్నాయి. కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రాజంపేట తదితర ప్రాంతాల్లో మహిమాన్విత దివ్యాలయాలు ఉన్నప్పటికీ ఒక్కొక్కచోట ఒక్కో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. పండుగ రావడంతో ఆలయాలను చక్కగా ముస్తాబు చేశారు. కొత్త శోభను సంతరించుకున్నాయి. శ్రీకృష్ణుడి భగవద్గీత నేటి తరంలో ఎంతో స్ఫూర్తినింపుతోంది. మానవ జీవన గమనాన్ని సన్మార్గం వైపు నడిపించే సారం. ఆత్మతత్వాన్ని కర్మ సిద్ధాంతాన్ని మన జీవన ప్రమాణంలో సమ్మిళితం చేసే సమగ్ర మార్గదర్శిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. మానవ జన్మకు అర్థం చెప్పిన పవిత్ర గ్రంథంలోని 18 అధ్యాయాలు ఉన్నాయి. ఆత్మ, పరమాత్మ మధ్య వారధిగా నిలిచాయి. కృష్ణభగవానుడు 571, అర్జునుడు 84, సంజయుడు 67, దృతరాష్ట్రుడు ఒక శ్లోకం చెప్పారు. సృష్టిలో సకల ధర్మాల్ని, న్యాయాల్ని, వేదాల్ని, ఉషనిషత్ సారాన్ని తరతరాలుగా మార్గదర్శనం చేసేలా ఎంతో చక్కగా ప్రభోధించారు.

ఆచరిస్తే విజయ మంత్రం

ఆధునిక ప్రపంచం కురుక్షేత్రం లాంటిదే. మనలో ప్రతిఒక్కరు కురు సంగ్రామం మించిన యుద్ధం చేస్తుంటారు. కొన్నిసార్లు ఆ యుద్ధంలో గెలిచేందుకు మన శక్తి చాలదని భ్రమపడతారు. మరికొన్నిసార్లు నిరాశతో వెనకడుగు వేస్తారు. మరికొందరు భయంతో ఏకంగా లోకాన్ని విడిచి పెట్టి వెళ్తారు. సమస్య ఏదైనా ఎంత పెద్దదైనా దాన్నెలా ఎదుర్కోవాలో భగవద్గీతలో చెప్పారు. మన దృష్టి అంతా చేయాల్సిన ఖర్మ మీద తప్ప అవరోధాల మీద ఉండకూడదనేది గీత సారం. ఫలితం కోసం ప్రయత్నించకు. అది నీ కర్తవ్యం కాబట్టే దాన్ని నిర్వర్తించు. భక్తితో చదివితే ఇది పవిత్ర గ్రంథం. అర్థం చేసుకుంటే ఆనంద ధామం. నేర్చుకుందామని పఠిస్తే అది దివ్యోపదేశం. ఆచరించాలనే వారికి అదే విజయ మంత్రం అని నొక్కి చెప్పారు.

మనసులో ఆనందతత్వం

లోక కల్యాణం కోసం శ్రీమహావిష్ణువు కృష్ణావతారంలో ధరించిన పరమాత్ముడు దేవకి, వసుదేవుల సంతానం. శ్రామణ మాసం బహుళ అష్టమి రోహిణి నక్షత్రంలో జన్మించారు. నవనీత కన్నయ్య పేరు విన్నా.. దివ్యమూర్తిని తలుచుకుంటే మన మనసులో ఆనందతత్వం తొణికిసలాడుతుంది. విలువలు ప్రతిపాదించి ఆచరించి చూపారు. ముఖాన ఎన్నడు చిరునవ్వు చెదరనీయలేదు. సుఖం, దుఃఖం రెండింటిని సమానంగా స్వీకరించాలని హితబోధ చేశారు. గీత నేర్చుకుని అనుసరిస్తే రాత మారుతుందని సందేశమిచ్చారు.



రారా... కృష్ణా

కృష్ణాష్టమి వస్తుందంటే చాలు విద్యాలయాల్లో గోపికలు, చిన్నకృష్ణులు సందడి చేస్తున్నారు. రారా.. కృష్ణా అంటూ నృత్య హోయలు విశేషంగా అలరిస్తాయి. చిన్నారులు నువ్వానేనా అన్నట్లు పోటా పోటీ ప్రదర్శన చేస్తారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని ముకుందా.. మురారీ అంటూ ముద్దులొలికేలా అలంకరణ చేస్తారు. చక్కటి వస్త్రాధారణ.. నుదుటిపై నెమలి పింఛం, చేతిలో పిల్లనగ్రోవితో చేసే ప్రదర్శనలు చూస్తే ఎవరైనా ఔరా అనాల్సిందే.

ఉట్ల సందడి

మానవత్వంలో దైవత్వం చూపారు. చిలిపిగా ఉంటూనే దైవాన్ని అణవణువూ ప్రబోధించారు. నంద గోపాలుడి పండగ వస్తే పల్లె, పట్నం అనే తేడా ఉండదు. ఊరూరా.. వాడవాడల్లో ఉట్లు కొట్టే సందడి కనిపిస్తుంది. చిన్నా, పెద్దా అనే తేడా ఉండదు. వయస్సుతో నిమిత్తం లేకుండా అందరూ ఉల్లాసంగా పాల్గొంటారు. ఒకవైపు ఉట్టి కిందకు వదులుతూ.. పైకి లాగుతూ ఉంటారు. మరోవైపు కుండను కొట్టేందుకు యత్నిస్తుంటారు. వెంటనే కొట్టకుండా ఎదురుగా కళ్లపై నీళ్లు చల్లుతారు. కొందరు చతికిలపడితే.. మరికొందరు సత్తా చాటేందుకు శ్రమిస్తారు. దాంతో ప్రతి మదిలో నూతనోత్సాహం తొణికిసలాడుతుంది.

మీకు తెలుసా?

ఇంటిపేరే ఊరి పేరు

కమలాపురం మండల కేంద్రానికి సమీపంలో పాగేరు వంక ఒడ్డున ఉన్న కుప్పూరివారిపల్లెకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ గ్రామంలో అధికశాతం మంది ఇంటిపేరు కుప్పూరి. ఆ ఇంటి పేరు ఉన్న వారే ఈ గ్రామాన్ని నిర్మించినట్లు స్థానికులు చెబుతారు. గ్రామం పక్కనే పాగేరువంక ఉండడంతో బోరుబావుల్లో నీరు సంవృద్ధిగా ఉంటుంది. ఏడాదికి రెండు పంటలు పండిస్తారు. ఆర్థికంగా స్థిరపడినవారు అధికం. గ్రామస్థులంతా సమష్టిగా రామాలయం నిర్మించారు. ఈ ఆలయం గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

- కమలాపురం, న్యూస్‌టుడే



గ్రామంలో రామాలయం

కరవు నేలలో జలసవ్వడులు

జిల్లాలో నీరు-చెట్టు, నీరు- ప్రగతి పనులు సత్ఫలితాలు ఇస్తున్నాయి. భూమిపై పడిన ప్రతి చినుకు నీటివనరుల్లోకి చేరుతోంది. వర్షాలకు చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. ఖరీఫ్ ప్రారంభం నుంచి సరైన వర్షాలు కురవలేదు. పంట వాడుముఖం పట్టింది. బోరుబావుల్లో నీటి మట్టం తగ్గిపోయి రైతన్నలు దిక్కుతోచనిస్థితిలో పడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు కమలాపురం మండలం మీరాపురం, అప్పారావుపల్లె, కుప్పూరివారిపల్లె, ఎర్రగుడిపాడు తదితర గ్రామాల పరిధిలోని వంకలకు అడ్డంగా నిర్మించిన చెక్‌డ్యాంలు నిండి పొంగి ప్రవహించాయి. బోరుబావుల్లో నీటిమట్టం పెరిగింది. సాగులో ఉన్న పంటలు ఊపిరిపోసుకున్నాయి. అన్నదాతల్లో హర్షం వ్యక్తమవుతోంది. - కమలాపురం, న్యూస్‌టుడే



మీరాపురం వద్ద పొంగిపొర్లుతున్న చెక్‌డ్యాం

కోడిపందాలు నిర్వహిస్తున్న 14 మంది అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప చిన్నచౌకు ఠాణా పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తున్నవారిపై పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో 14 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.55,200 నగదు స్వాధీనపరచుకున్నట్టు వారు తెలిపారు. వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కడప ప్రకాష్‌నగర్‌కు చెందిన సాంబ, వెంకటశివారెడ్డి, రవిచంద్రారెడ్డి, దిలీప్‌కుమార్, నరసింహులు, కుమార్, ఇలియాస్, ఆంజినేయరెడ్డి, సుబ్రమణ్యం, ఖాదర్‌వలి, బాషా, గుర్రప్ప, సుబ్బరాజు, మౌలాలిలు కోడిపందాలు వేస్తున్నట్లు సమాచారం రావడంతో వెళ్లి దాడులు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరందరిని అరెస్టుచేసి వారి నుంచి రూ.55,200 నగదు స్వాధీనపరచుకున్నట్టు చెప్పారు.



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న భాకపా జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య, ఇతర నాయకులు

16 నుంచి చైతన్యయాత్ర

బిల్టప్ (కడప), న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు రాష్ట్రంలో చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్టు అగ్రిగోల్డ్ ఖాతాదారుల అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఈ యాత్ర ఉంటుందని చెప్పారు. ఈమేరకు ఆదివారం కడపలోని భాకపా కార్యాలయంలో గోడపత్రాలను భాకపా జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య అధ్యక్షతన గోడపత్రాలను ఆవిష్కరించారు. ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భాగ్యమ్మ, భారతి, రామయ్య పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాటినీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్స్‌డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC (TTD): **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.


HBO (SIMPLY THE BEST.): **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కల పైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినప్పుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)


నడిచే గ్రంథాలయం.. సత్యకుమార్



ప్రొద్దుటూరువాసి ఉపరాష్ట్రపతి ఓఎస్డీ

సీనియర్ ఐఏఎస్ స్థాయి హోదా..

జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం



హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన కార్యక్రమంలో సత్యకుమార్‌ను జాతీయ జెండాతో సన్మానిస్తున్న వెంకయ్య, ,చిత్రంలో 'ఈనాడు' అధిపతి రామోజీరావు

'ఆయన కదిలే కలం.. ఆ మెదడు మెట్రో వేగంతో పరుగులు తీసే మరయంత్రం. మొత్తంగా ఆయనే నడిచొచ్చే గ్రంథాలయంగా పేరొందారు. దేశంలోని ఉత్తర, దక్షిణ భారతావనిలోని అన్ని భాషల్లో అనుపమాన పాండిత్యం కలిగి సరస్వతీ పుత్రుడిగా వెలుగొందుతున్నారు..ఆయనే ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విశేష విధుల అధికారి (ఓఎస్టీ)గా నియమితులైన సత్యకుమార్. ప్రొద్దుటూరు వాస్తవ్యుడైన ఈయన ప్రస్థానం పరిశీలిస్తే..

- న్యూస్‌టుడే వైఎంఆర్ కాలనీ(ప్రొద్దుటూరు)

నేపథ్యం : ప్రొద్దుటూరు పట్టణం మన్నోజీరావు వీధికి చెందిన సత్యకుమార్ ఈనెల 11వతేదీన భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు విశేష విధుల అధికారి (ఓఎస్డీ)గా నియమితులయ్యారు. 1993లో వెంకయ్యనాయుడు ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న సమయంలో సత్యకుమార్‌ను ఆయన తన వ్యక్తిగత కార్యదర్శిగా నియమించుకున్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి నియమించుకున్న నేతకు అన్ని వేళలా తోడునీడుగా ఉంటూ ఆయన ఎదుగుదలలో పాలు పంచుకున్నారు. తన భవిష్యత్తును కూడా ఉన్నతంగా మలుచుకున్నారు సత్యకుమార్.

భాషా పాండిత్యం : సత్యకుమార్ కుటుంబీకులది మహారాష్ట్ర ప్రాంతం. దీంతో ఆయన కుటుంబ సభ్యుల ద్వారా మరాఠా నేర్చుకున్నారు. జన్మించింది ప్రొద్దుటూరు పట్టణం. దీంతో ప్రాథమిక విద్యాభ్యాసం అంతా తెలుగులోనే కొనసాగింది. తెలుగుపై ఆయనకు గట్టి పట్టుంది. బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఎలక్ట్రానిక్స్ సంస్థలో ఇంజినీరుగా పనిచేస్తున్నపుడు కన్నడంలోనూ మంచి ప్రవేశం పొందారు. మరాఠా, హిందీకి సామీప్యత ఉంది. దీంతో దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీలోనూ ఈయనకు మంచి ప్రవేశం ఉంది. ఈ భాషలన్నింటిపై ప్రావీణ్యం ఉండటం ఈయనకు వరంగా చెప్పవచ్చు. 1994లో వెంకయ్య నాయుడు మహారాష్ట్ర భాజపా బాధ్యుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా అక్కడి మరాఠీ నాయకుల పరిచయం, ఆపై ఆపార్టీ భాజపా కేంద్ర జాతీయ కార్యదర్శిగా నియమితులైనపుడు ఆయనకు హిందీ నేర్పడంలోనూ సత్యకుమార్ క్రియాశీలకంగా వ్యవహరించారు. వెంకయ్యనాయుడు కర్ణాటక రాష్ట్ర బాధ్యతలను చూసినపుడు కన్నడం మాట్లాడటంలోనూ సత్యకుమార్ ఎంతో సహకరించారు.

అద్భుత మేధాశక్తి : సత్యకుమార్ మేధాశక్తికి భాజపాలోని అగ్ర నాయకులందరూ ఏదో సమయంలో అబ్బుర పడ్డవారే. 1997లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆపార్టీ అగ్రనేత లాల్‌కృష్ణ అద్వానీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా స్వర్ణజయంతి రథయాత్రను చేపట్టారు. ఈ సమయంలో జాతీయ స్థాయి ప్రణాళిక అవసరమైంది. అలాంటి తరుణంలో వెంకయ్యనాయుడు వ్యక్తిగత కార్యదర్శి అయిన సత్యకుమార్ దేశ రాజధాని దిల్లీ నుంచి అన్ని ప్రధాన నగరాలకు ఉన్న దూరం.. అక్కడికి చేరటానికి పట్టే సమయం తదితర అంశాలను అలవోకగా వివరించారు. దేశ భౌగోళిక చిత్ర పటాన్ని తన మస్తిష్కంలో నిక్షిప్తం చేసుకున్నట్లు విడమరిచి చెప్పటంతో నాయకులు అబ్బురపడ్డారు. నాటి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల దూరవాణి సంఖ్యలను ఆయన ఇట్టే గుర్తు పెట్టుకుని ఎప్పుడు ఎవరు అడిగినా ఇట్టే చెప్పేసేవారు. ఇంత మేధాశక్తిని గుర్తించిన అగ్రనేత అద్వానీ సైతం సత్యకుమార్‌ను అభినందించారు.

ఇదే నా గ్రంథాలయం

పార్లమెంటు ప్రాంగణంలో నాటి ఎంపీ మాధవ్‌రావు సింధియా వెంకయ్య నాయుడునుద్దేశించి 'నీ గ్రంథాలయాన్ని చూడాలనుకుంటున్నా'ను అని ఒక సందర్భంలో కోరారు. వెంటనే స్పందించిన వెంకయ్య నాయుడు నిజంగానే నా గ్రంథాలయాన్ని చూస్తావా అంటూ తిరిగి ప్రశ్నించారు. అవునన్నట్లు సింధియా సమాధానం రాగానే.. ఆయన పక్కనే ఉన్న సత్యకుమార్‌ను చూపించి.. ఇదిగో.. ఇతనే నా నడిచే గ్రంథాలయం అంటూ సమాధానమిచ్చారు.

సచ్ఛీలతకు మారుపేరు



ఓర్పు, నేర్పు, చురుకుదనం, సమయపాలన, నిరాండంబరత లాంటి అన్ని సచ్ఛీల గుణాలు రాశిపోస్తే మూర్తీభవించిన రూపమే సత్యకుమార్. ఆయన విశిష్టతలు, విలక్షణతకు చక్కని రూపం. ఆయన ఏ స్థాయిలో ఉన్నా, పదవి ఏదైనా ఎంత ఎదిగినా ఒదిగే ఉంటారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షిస్తున్నాం. ఇప్పటి వరకు ఆయన జిల్లా అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించారు. అలాగే ఇకపై కూడా జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నాం.

- ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, గౌరవాధ్యక్షుడు, రాష్ట్రోపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక.



వెంకయ్య వద్ద ఓఎస్డీగా బాధ్యతలు

జిల్లా అభివృద్ధిపై చెరగని ముద్ర

సత్యకుమార్ తాను జన్మించిన సొంతగడ్డ రుణం తీర్చుకునే ప్రయత్నంలో భాగంగా జిల్లా అభివృద్ధికి ఇతోధిక సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన, రాష్ట్రోపాధ్యాయ సంఘ సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి సహకారంతో ఎప్పటికప్పుడు తన వంతు సేవలందిస్తూనే ఉన్నారు. కడప జిల్లాకు మొత్తంపై 12 వేల పక్కా గృహాలను సత్యకుమార్ మంజూరు చేయించారు. కడప, ప్రొద్దుటూరు, మదనపల్లెలను అమృత్ పథకం కింద చేర్చడంలోనూ ఆయన పాత్ర కీలకం. అలాగే ఎర్రగుంట్ల-నంద్యాల రైలు మార్గానికి రూ.180 కోట్ల మేర నిధులను మంజూరు చేయించారు. కడప యోగివేమన విశ్వవిద్యాలయానికి రాష్ట్రీయ ఉచ్చతర శిక్షాభియాన్ కింద రూ.20 కోట్ల నిధులను తెప్పించారు. ప్రొద్దుటూరు అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల మైదానానికి రూ.2.50 కోట్లు మంజూరు చేయించారు. రాయలసీమ జిల్లాల్లోని అన్ని పురపాలికలకు ప్రకాష్ పాథ్ కింద ఎల్ఈడీ బల్బులను అమర్చడంలోనూ ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

సమాజ రక్షణకు పాటుపడదాం : సురేంద్రజైన్

భజరంగ్‌దళ్ నాయకుల ఉద్ఘాటన

వండాడి(చిన్నమండెం), న్యూస్‌టుడే: భారతదేశంలో హిందూ మత సమాజ రక్షణకు తమ వంతు పాటుపడదామని విశ్వహిందూపరిషత్తు అంతర్జాతీయ సంఘటన సంయుక్త కార్యదర్శి సురేంద్రజైన్ ఉద్ఘాటించారు. విశ్వహిందూపరిషత్తు దక్షిణాంధ్రప్రదేశ్ ప్రాంత భజరంగ్‌దళ్ సమ్మేళనం రాయచోటి-మదనపల్లె రోడ్డులోని వైవీనగర్‌లో ఉన్న ఇందిర డీఈడీ, బీఈడీ కళాశాలలో రెండో రోజైన ఆదివారం కొనసాగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వీహెచ్‌పీ అంతర్జాతీయ సంఘటన సంయుక్త కార్యదర్శి సురేంద్రజైన్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భజరంగ్‌దళ్ హిందూ సమాజ రక్షణకు, దేశాన్ని, ధర్మాన్ని కాపాడేందుకు కృషి చేస్తోందన్నారు. 1984లో రామజన్మభూమి సందర్భంగా పుట్టిన దళ్ నేడు దేశంలో పెద్ద శక్తిగా ఎదిగిందన్నారు. ఏడాది కిందట రాష్ట్రంలో కృష్ణ పుష్కరాలు నిర్వహించారు. ఆ సమయంలో విజయవాడలో హిందూ దేవాలయాలను ప్రభుత్వం తొలగించిందన్నారు. తిరిగి నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికి నిర్మించలేదన్నారు. ఈ నెల 18న విశాల ధర్నా చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం తిరిగి ఆలయాలు నిర్మిస్తామని చెప్పకపోతే వీహెచ్‌పీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ మిషనరీలు అక్రమ మత ప్రచారం చేస్తున్నారని, తిరుమలలో కరపత్రాలు పంచుతూ పట్టుబడ్డారన్నారు. కర్నూలులో అయ్యప్ప దీక్షలో ఉన్న స్వామిని మాల, దుస్తులు విప్పించి మానసికంగా, శారీరకంగా హింసించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో తీవ్రవాదం పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయచోటిలోని వీరభద్రస్వామి ఆలయం, 18వ నెంబరు జాతీయ రహదారి ఆక్రమణలకు గురవుతోందన్నారు. రోడ్డు నిర్మాణంలో కూడా ఒక చోట వెడల్పు ఎక్కువగా, మరోచోట తక్కువగా చేశారన్నారు. రాయచోటిలో రెండేళ్ల కిందట గోవులను రక్షించాలని ప్రయత్నించిన పోలీసులపై దాడి జరగడం దారుణమన్నారు. కార్యక్రమంలో క్షేత్ర భజరంగ్‌దళ్ సంయోజక్ సూర్యనారాయణ, వీహెచ్‌పీ ప్రాంత అధ్యక్షుడు బైరెడ్డి రామక్రిష్ణారెడ్డి, కార్యాధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రాంత సత్సంగ ప్రముఖ్ కాకర్ల రాయుడు, కార్యదర్శి వ్యాసరాజు, ప్రాంత సంయోజక్ వేదప్రకాశ్, ప్రతాపరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి రామమహేష్‌జీ, అంకాళయ్య, సుబ్రహ్మణ్యంజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీహెచ్‌పీ అంతర్జాతీయ సంఘటన సంయుక్త కార్యదర్శి సురేంద్రజైన్(మధ్యలో చేయి చూపిస్తున్న వ్యక్తి)



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాట్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

- ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
- బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
- సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
- డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
- ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
- ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణీ చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌ను, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

- ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
- బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
- సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
- డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
- ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
- ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
- జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు. అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$
3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$
5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- దండెం రాజయ్య, డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావ్?
గోపి: మీరే కదా టీచర్ పొద్దుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ఎం. లింగమూర్తి, నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

రేపు సీఎం చేతుల మీదుగా పోలీసు పతకాల అందజేత


కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: విధుల్లో ప్రతిభ కనపరచిన నలుగురు జిల్లా పోలీసులకు 2016లో రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ పోలీసు పతకాలను ప్రకటించింది. ఆ నలుగురు మంగళవారం తిరుపతిలో జరిగే 71వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా వాటిని అందుకోనున్నారు. వీరు మూడు రోజుల క్రితమే తిరుపతికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎలా పతకాలు అందుకోవాలో వీరికి శిక్షణ ఇస్తున్నారు. అవార్డులు తీసుకోనున్న వారిలో 11వ బెటాలియన్ కమాండెంటు రాజా కిషోర్‌బాబు, ప్రొద్దుటూరు ట్రాఫిక్ ఎస్సై నర్సయ్య, కడప ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న కుళ్లాయప్ప, కడప రెండో ఠాణాలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాసశర్మలున్నారు. వీరిలో రాజా కిషోర్‌బాబు మాత్రం రాష్ట్రపతి పోలీసు విశిష్ట అవార్డును తీసుకోనున్నారు.

వీరబ్రహ్మేంద్ర యువజన సంఘం ఏర్పాటు

రాజంపేట, న్యూస్‌టుడే : వీరబ్రహ్మేంద్ర యువజన సంఘం నూతన కమిటీని ఆ సంఘం నాయకులు ఇటీవల ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా తాళ్లపాక హరిప్రసాదాచారి, కార్యదర్శిగా కుంభకోణం సుధాకరాచారి, ఉపాధ్యక్షుడిగా రాచగుండ్ల మధుఆచారి, సహాయ కార్యదర్శిగా ఆరూరు బ్రహ్మయ్యాచారి, కోశాధికారిగా కొర్రపాటి శేఖరాచారి, సహాయ కోశాధికారిగా చిలుముల సురేష్‌ఆచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా మరో తొమ్మిదిమందిని ఎన్నుకున్నారు.

సమాజ శాంతివైపు అడుగులు వేయాలి


తరలివచ్చిన భక్తులు


ఆధ్యాత్మిక బోధన చేస్తున్న అంబుల సాంబశివరావు

రాజంపేట, న్యూస్‌టుడే : కుటుంబ, సమాజ శాంతిని కోరుకుంటూ ప్రతిఒక్కరు ఆత్మీయ అనురాగాలవైపు అడుగులు వేయాలని విజయనగరం కందివలస శ్రీషిర్డీసాయిబాబా సేవా ఆశ్రమం గురువు అంబుల సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక తోట కల్యాణ మండపంలో ఆదివారం వరదయ్యగారిపల్లె, డీబీఎన్‌పల్లి షిర్డీసాయిబాబా మందిరాల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లడుతూ కుటుంబంలోని సభ్యుల మధ్య ఆత్మీయత, ప్రేమ ఉన్నప్పుడే సమాజాన్ని ప్రేమించగలరని తెలిపారు. ఆధ్యాత్మిక భావనలు లేనప్పుడు ఎంత సంపాదించినా ప్రయోజనం ఉండదన్నారు. ఆపదలో ఉన్నవారికి చేతనైన సాయం చేసినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

చిన్నారి అదృశ్యం


చిన్నారి హరిత

ముసల్‌రెడ్డిపల్లె (పోరుమామిళ్ల), న్యూస్‌టుడే: మండలంలోని ముసల్‌రెడ్డిపల్లె గ్రామానికి చెందిన చిన్నారి హరిత (7) అదృశ్యమైందని తల్లిదండ్రులు కృష్ణారెడ్డి, తులశమ్మ ఆదివారం రాత్రి పోరుమామిళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల సమాచారం మేరకు ముసల్‌రెడ్డిపల్లె గ్రామంలోని తమ ఇంటి వద్ద చిన్నారి ఆడుకుంటున్నారన్నారు. సాయంత్రం ఇంటి వద్ద లేకపోయేసరకి పరసరాలు, చిన్నారి స్నేహితురాలు, గ్రామం మొత్తం వెతికామని చెప్పారు. సమీపంలోని అటవీ ప్రాంతంలోనికి చిన్నారి వెళ్లినట్లు గొర్రెల కాపరులు చెప్పారని తెలిపారు. వీరి సమాచారం మేరకు కొండప్రాంతంలో గాలించేందుకు వెళ్లామని చెప్పారు. ఎంతవెతికినా ఫలితంలేదని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెద్దఓబన్న తెలిపారు.

ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు

కాకినాడ, న్యూస్‌టుడే: కాకినాడలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిథమిక్ విభాగంలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ విన్నర్స్‌గా తూర్పు గోదావరి, రన్నర్స్‌గా విశాఖ జిల్లాలు నిలిచాయి. అండర్-10 బాలికల విభాగంలో కృష్ణా ప్రథమ, గుంటూరు ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, బాలుర విభాగంలో విశాఖ ప్రథమ, తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-12 బాలుర విభాగంలో గుంటూరు, కడప, అండర్-14 బాలుర విభాగంలో గుంటూరు, కడప తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు లయన్స్ ఎలైట్ క్లబ్ వ్యవస్థాపకులు మంజులూరి విశ్వేశ్వరరావు, ఓఎన్‌జీసీ ఏడీ అలోక్‌నందన్ బహుమతులు అందజేశారు. క్రీడలకు ఓఎన్‌జీసీ, రిలయన్స్, ప్రగతి, శాప్, లయన్స్ ఎలైట్ క్లబ్ తదితర సంస్థలు ఆర్థిక సహకారం అందించినందుకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘ సెక్రటరీ రామరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు జీవం

- కళకళలాడుతున్న ఆరుతడి పంటలు
- ఉలవ, కంది సాగు చేస్తే మంచి దిగుబడులు
- 5 వేల హెక్టార్లలో సాగు


మాధవరంలో సాగులో ఉన్న ఆముదం పంట


కమ్మపల్లి వద్ద కళకళలాడుతున్న కంది

రాయచోటి, న్యూస్‌టుడే: వర్షాభావాన్ని తట్టుకుని మెట్ట భూముల్లో దిగుబడులు ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ పంటలు అనుకూలంగా ఉంటున్నాయి. జిల్లాలో ఖరీఫ్ కింద వర్షాధారంగా ఈ పంటలను ఎక్కువగా రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో వరి, వేరుసెనగ ప్రధాన పంటలైనప్పటికీ నీటి ఆధారంగానే దిగుబడి ఇవ్వనున్నాయి. మెట్ట భూముల్లో ఆరుతడి పంటలుగాను, అంతర పంటగాను ప్రత్యామ్నాయ పంటలు సాగు చేశారు. జిల్లాలోకెల్లా అత్యధికంగా రాయచోటి, లక్కిరెడ్డిపల్లె డివిజన్లల్లోనే ఈ సాగు ఉంటోంది. నాలుగు రోజుల కిందట కురిసిన భారీ వర్షానికి ఈ పంటలు ఊపిరి పీల్చుకుని కళకళలాడుతుండగా సాగుకు సిద్ధం చేసి పదును కోసం ఎదురు చూస్తున్న భూముల్లో వేరుసెనగ సాగుకు అదును లేకపోవడంతో కంది, అలసంద, ఆముదం, అనుము, మినుము, సజ్జ వంటి పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. వ్యవసాయ అధికారులు కూడా ఈ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తేనే రైతులకు గిట్టుబాటు దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

ఆరుతడి పంటలకు జీవం

రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన వర్షానికి వేరుసెనగతో పాటు


పొలంలో వర్షం రాకతో పచ్చదనం సంతరించుకున్న ఉలవ

కంది, అలసంద, ఆముదం, సజ్జ, సరిహద్దు పంటగా సాగు చేసిన జొన్న పంటలు కళకళలాడుతున్నాయి. గాలివీడు, లక్కిరెడ్డిపల్లె మండలాల్లోని కొంత భాగం మినహా సంబేపల్లె, రాయచోటి, రామాపురం, వీరబల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. గత మే, జూన్ నెలల్లో సాగు చేసిన పంటలు ఏపుగా పెరిగి పచ్చదనం సంతరించుకున్నాయి. పంటలో కలుపు మొక్కలు తొలగించేందుకు ఇదే అదునుగా ఉందని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితో మరో నెల రోజుల్లో ఆముదం కాపు దశకు చేరుకొంటుందని అంటున్నారు. కంది కొంత ఆలస్యమైనా నీటి తడులు తట్టుకుని దిగుబడి ఇచ్చే అవకాశం ఉంది. రైతులు ప్రస్తుత వర్షానికి కలుపు నివారణ చర్యలను తక్షణం చేపట్టి జిప్సం వంటి పోషక పదార్థాలను పంటకు అందిస్తే కాయల నాణ్యత పెరిగి గింజలో నూనె శాతం, గట్టితనం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ పేర్కొంటున్నారు.

జిల్లాలో సాగిలా..

జిల్లాలో అన్ని రకాల పంటలు కలుపుకుని మొన్నటి వరకు 20 వేల హెక్టార్లకు మించలేదు. వర్షం రాకతో ఈ ఆరు మండలాల్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనాకొచ్చారు. వేరుసెనగ, వరి పంటలు కాకనే ప్రత్యామ్నాయ పంటలు సాగు విస్తీర్ణం 5 వేల హెక్టార్లకు చేరుకుంది. స్వల్పకాలికంగానే అధిక దిగుబడులు ఇచ్చే రకాలను ఎంచుకుని ఈ నెలాఖరు వరకు పంటను సాగు చేయవచ్చు. అలసంద, మినుము, ఉలవ పంటలు సాగు చేస్తే రైతులకు సాగు ఖర్చులు తక్కువతోనే మంచి దిగుబడులు చేతికొచ్చే అవకాశం ఉందన్న భావనతోనే చాలా మంది రైతులు ఈ పంటల సాగుకు మొగ్గు చూపుతుండడం విశేషం.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఏటా వర్షాభావంతో వేరుసెనగ సాగు చేసి రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం పరిహారం కోసం ఎదురు చూడడం కంటే తక్కువ ఖర్చు, వర్షాధారంతో ఎక్కువ దిగుబడులు ఇచ్చే రకాలను ఎంచుకుని సాగు చేయాలి. ఇప్పటికే మొలకెత్తి ఏపుగా పెరుగుతున్న పొలాలో రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. పంటలను వ్యవసాయ సిబ్బంది పరిశీలించే సమస్యలో పురుగు, ఇతర తెగుళ్లను గుర్తించి రైతులకు అవసరమైన సలహాలు ఇస్తారు. వాటిని తప్పక పాటిస్తే మంచి దిగుబడులు రైతుకు అందే అవకాశం ఉంది.

- సావిత్రమ్మ, ఏడీఏ, వ్యవసాయశాఖ, రాయచోటి

మద్యం దుకాణాలపై మహిళల దాడి

- రాళ్లు, చీపుళ్లతో విరుచుకుపడిన వైనం


మాలమహానాడు, ఎమ్మార్పీఎస్ నేతల ర్యాలీ


మద్యం దుకాణం ఫ్లెక్సీని చీపుళ్లతో కొడుతున్న మహిళలు

ప్రొద్దుటూరు పురపాలక న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు భగత్‌సింగ్, ఏపీహెచ్‌బీ కాలనీ మధ్యలోని శ్రీపెద్దమ్మ తల్లి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన రఘురామిరెడ్డి, మినీ గోసుల మద్యం దుకాణాలపై ఆదివారం మహిళలు దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చీపుర్లతో దాడి చేయగా వాటి యజమానులు దుకాణాల షటర్లు మూసేసి అక్కడి నుంచి జారుకున్నారు. మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీగా తరలివచ్చారు. విద్యాసంస్థలు, దేవస్థానాలు, నివాసాల మధ్య దుకాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులు, ప్రభుత్వ తీరును వారు నిరసించారు. ఎంతసేపటికీ దుకాణాలను బందు చేయకుండా వ్యాపారాన్ని కొనసాగిస్తుండటంతో ఒక్కసారిగా మహిళలు చీపుర్లు, రాళ్లతో దాడికి దిగారు. దీంతో నిర్వాహకులు దుకాణాల షటర్లు మూతేసి పలాయనం చిత్తగించారు. అనంతరం ఆ సంఘాల నేతలు సుధాకర్, కుమార్, నరసింహులు, గుర్రప్ప మాట్లాడుతూ ఆ రెండు మద్యం దుకాణాలు స్టేట్ హైవే పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ దుకాణాలు ఏర్పాటు చేయరాదని ర.భ. శాఖ, సుప్రీం కోర్టు ఆదేశాలున్నా ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇచ్చారని విమర్శించారు. ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖ ఈఎస్, సీఐ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా అక్కడ మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడానికి పెద్దఎత్తున ముడుపులు తీసుకున్నారని ఆరోపించారు. పట్టపగలే పెద్దమ్మ ఆలయం ఎదుట ద్విచక్ర వాహనాలపై కూర్చుని బీర్లు తాగుతున్నారని తెలిపారు. దీంతో రాకపోకలు సాగించే మహిళలు, విద్యార్థినులు మద్యం ప్రియుల చేష్టలకు బెంబేలెత్తిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణాలను ఎత్తివేసేవరకు ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. సీఐ సదాశివయ్య జోక్యం చేసుకుని అనుమతి లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ధర్నాలు, ఆందోళనలను చేయరాదన్నారు. దీనికి అనుమతి తీసుకోవాలన్నారు. ఆపై వారికి సర్ది చెప్పి అక్కడి నుంచి పంపించారు.


మద్యం దుకాణం వద్ద సిబ్బందితో సీఐ సదాశివయ్య

విశాఖపట్నం జట్టు ఘన విజయం

అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్ విశేషాలు



విశాఖపట్నం, పశ్చిమగోదావరి జట్ల మధ్య మ్యాచ్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా స్థానిక వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో జరుగుతున్న చివరి రోజు మ్యాచ్‌లో విశాఖపట్నం ఇన్నింగ్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 10/1తో బ్యాటింగ్ ప్రారంభించిన పశ్చిమగోదావరి జట్టు 90 పరుగులకు ఆలౌట్ అయింది. విశాఖ జట్టులో ముగ్గురు బ్యాట్స్‌మెన్ లికిత్ సాయిరాజ్ (31 పరుగులు), శశాంక్ (14 పరుగులు), సత్యదేవ్ (12 పరుగులు)లు మాత్రమే రెండంకెల స్కోరు చేయడం గమనార్హం. విశాఖ బౌలింగ్‌లో శ్రీకర్ 4 వికెట్లు, నిఖిలేశ్వర్ 3 వికెట్లు, భార్గవ్ 2 వికెట్లతో మెరిసారు. దీంతో ఇన్నింగ్స్ విజయం సాధించిన విశాఖపట్నం జట్టుకు 7 పాయింట్లు లభించాయి.

స్కోరు వివరాలు : పశ్చిమ గోదావరి జట్టు మొదటిఇన్నింగ్స్ 168/10, విశాఖ జట్టు మొదటి ఇన్నింగ్స్-288/10, పశ్చిమగోదావరి జట్టు రెండో ఇన్నింగ్స్ 90/10 చేసిన విషయం తెలిసిందే.



నెల్లూరు జట్టు బ్యాట్స్‌మెన్ రోషన్



కృష్ణాజిల్లా బౌలర్ పృథ్వి

కృష్ణా, నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ డ్రా

అలాగే స్థానిక కేఎస్ఆర్ఎం మైదానంలో కృష్ణా, నెల్లూరు జట్ల మధ్య జరుగుతున్న మరో మ్యాచ్ చివరి రోజు డ్రా అయింది. అంతకుముందు 172/7 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో చివరి రోజు ఆట ప్రారంభించిన కృష్ణా జట్టు 228 పరుగులకు ఆలౌట్ అయింది. బ్యాటింగ్‌లో పవన్ 52 పరుగులు(85బంతుల్లో), సుశాంత్ నాయుడు 59 పరుగులు(154బంతుల్లో), పృథ్వి 42 పరుగులు (94బంతుల్లో), సుభాని 30 పరుగుల(51బంతుల్లో)తో రాణించారు. నెల్లూరు జట్టు బౌలింగ్‌లో శరత్‌చంద్ర 4, ఫర్హాద్ 3, తౌసీఫ్ 2 వికెట్లతో రాణించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నెల్లూరు జట్టు చివరి రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. నెల్లూరు జట్టు బ్యాటింగ్‌లో రోషన్ 63 పరుగులు(132 బంతుల్లో), రేవంత్ 45 పరుగుల (147బంతుల్లో)తో రాణించారు. కృష్ణా బౌలింగ్‌లో సుభాని, పృథ్వి చెరో 3 వికెట్లు తీశారు. దీంతో డ్రా అయిన ఈ మ్యాచ్‌లో కృష్ణా జట్టు ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించడంతో కృష్ణా జట్టుకు 3 పాయింట్లు, నెల్లూరు జట్టుకు 1 పాయింట్ లభించాయి.

స్కోరు వివరాలు : నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ - 88/10, కృష్ణా జట్టు మొదటి ఇన్నింగ్స్ - 228/10, నెల్లూరు జట్టు రెండో ఇన్నింగ్స్- 204/8,

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన చిత్తూరు : మరోవైపు స్థానిక కేవోఆర్ఎం మైదానంలో జరుగుతున్న మరో మ్యాచ్‌లో తూర్పుగోదావరి జట్టు నిర్దేశించిన 66 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని చిత్తూరు జట్టు అలవోకగా ఛేదించి విజయం సాధించింది. 0/0 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన తూర్పుగోదావరి జట్టు 135 పరుగులకు ఆలౌట్ అయింది. తూర్పుగోదావరి బ్యాటింగ్‌లో కునాల్ సింగ్ 35 పరుగులు, పాండురంగ 25 పరుగులు మాత్రమే చేశారు. దీంతో చిత్తూరు జట్టుకు 65 పరుగుల ఆధిక్యం లభించింది. చిత్తూరు బౌలింగ్‌లో లిఖిత్, దీపక్ చెరో 3 వికెట్లు, కరణ్ 2 వికెట్లు, జావేద్ ఒక వికెట్‌తో రాణించారు. అనంతరం 65 పరుగుల స్వల్ప లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 68 పరుగులు చేసి విజయం సాధించింది. చిత్తూరు బ్యాటింగ్‌లో ఆశిష్ రెడ్డి 42 పరుగులు (51 బంతుల్లో), అచ్యుతానంద 16 పరుగుల (16బంతుల్లో)తో రాణించారు. దీంతో ఈ మ్యాచ్‌లో చిత్తూరు జట్టుకు 6 పాయింట్లు లభించాయి.

స్కోరు వివరాలు : తూర్పుగోదావరి జట్టు మొదటి ఇన్నింగ్స్ - 160/10, చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్-230/10, తూర్పుగోదావరి జట్టు రెండో ఇన్నింగ్స్-135/10, చిత్తూరు జట్టు రెండవ ఇన్నింగ్స్-68/10.

తగదు గారాబం.. ప్రమాదంతో చెలగాటం



పిల్లలంటే ఎవరికి ప్రేమ ఉండదు చెప్పండి.. వారు ముచ్చట పడితే ఎలా కాదనగలం.. అలాగని అతి గారాబం చేయడం కూడా ఒక్కోసారి అనర్థాలకు దారితీస్తుంది. ఈ చిత్రాలు చూడండి. ద్విచక్ర వాహనాలపై పిల్లలు వెనక్కి తిరిగి కూర్చోగా.. పెద్దలు రయ్.. మంటూ దూసుకెళుతున్నారు. సాధారణంగా పిల్లల్ని ద్విచక్ర వాహనాలపై తీసుకెళ్లాలంటేనే భయం. ఎక్కడ పట్టుతప్పి పడిపోతారోనని. అలాంటిది మారు ముచ్చటపడ్డారని.. పెద్దలు గారాబంతో వెనకవైపు తమకు అభిముఖంగా కూర్చోబెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఒక్కసారిగా వాహన వేగం పెంచితే.. పిల్లలు ఎగిరి రోడ్డుపై పడిపోయే ప్రమాదం ఉంది. వారి ప్రాణాల కంటే మనకు ఏదీ ఎక్కువ కాదు. అలాంటప్పుడు.. వాహనాలపై ఇలా కూర్చొని ప్రయాణించడం ఎంత ప్రమాదకరమో చిన్నారులకు వివరించి.. ఒప్పించి సురక్షితంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పెద్దలదే. అమ్మానాన్నలూ.. ఓసారి ఆలోచించండి!

- చిత్రాలు : శ్రీనివాస పట్నాయక్





హర్షిత.. ఐక్యూలో కేక

ప్రొద్దుటూరు బాలిక ప్రతిభ

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : బ్రిటన్‌లో నివాసం ఉన్న తెలుగు విద్యార్థి ప్రొద్దుటూరుకి చెందిన శివానందస్వామి మనుమరాలు చెన్నా హర్షిత (12) ఇటీవల లండన్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక మెన్సా ప్రజ్ఞా లబ్ధి (ఐక్యూ) పరీక్షలో 162 స్కోరు సాధించి అందరినీ అబ్బురపరిచారు. ఈ పరీక్షలో అత్యధిక స్కోరు ఇదే అవడం విశేషం. మేధస్సును ప్రదర్శించి సభ్యత్వం ఇచ్చే బ్రిటన్‌కు చెందిన మెన్సా (ది హై ఐక్యూ సొసైటీ) సంస్థ ఈ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షలో ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ సాధించిన స్కోరు 160. హర్షిత ఐన్‌స్టీన్‌ను మించిన ఐక్యూ సాధించటం గమనార్హం. ఈమె స్వస్థలం కర్నూలు జిల్లాలోని ఆలమూరు గ్రామం. ప్రస్తుతం హర్షిత తండ్రి బ్రిటన్‌లోని బర్మింగ్‌హోంలో నివాసముంటున్నారు. హర్షిత అవ్వ, తాత రత్నమ్మ, శివానందస్వామి ప్రొద్దుటూరులోని వసంతపేటలో నివాసముంటున్నారు. ఈ బాలిక బ్రిటన్‌లోని బర్మింగ్‌హోంలోని కింగ్ హెడ్వర్డ్ పాఠశాలలో 8వ తరగతి ఇటీవలే పూర్తి చేశారు. ప్రస్తుతం నెల రోజులపాటు అక్కడి పాఠశాల యాజమాన్యం సెలవులు ప్రకటించింది. దీంతో ఈ బాలిక ప్రొద్దుటూరులోని అవ్వతాతల వద్దకు వచ్చారు. మెన్సా లబ్ధి పరీక్షలో తాను ఎక్కువ మార్కులు సాధించడంతో ఇదే పాఠశాలలోనే 12వ తరగతి వరకు ఉచితంగా విద్య అందిస్తామని యాజమాన్యం తెలిపినట్లు హర్షిత తండ్రి తెలిపారు. ఆంగ్లం, హిందీ, తెలుగు, ఫ్రెంచ్, స్పానిష్ భాషలను హర్షిత అనర్గళంగా మాట్లాడుతుందని బాలిక తాతయ్య శివానందస్వామి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంటే తనకు ప్రత్యేక శ్రద్ధ అని హర్షిత తెలిపారు.



తల్లిదండ్రులతో హర్షిత

మువ్వన్నెల జెండా.. నేత్రపర్వం

ప్రొద్దుటూరు స్వర్ణకారుడి ప్రతిభ



అతి చిన్న సైజులో తయారు చేసిన జాతీయ జెండా..



కంటిలో జెండాను పెట్టుకున్న కార్మికుడు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : ప్రొద్దుటూరులో స్వర్ణంతో వివిధ కళాఖండాలను రూపొందించే కళాకారులకు కొదువ లేదు. స్థానిక శ్రీరామనగర్‌కు చెందిన ఇమ్మనబోయిన హరియాదవ్ అనే స్వర్ణ కార్మికుడు మేలిమి బంగారాన్ని ఉపయోగించి వివిధ ఆకృతులు తయారు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇది వరకు మేలిమి బంగారంతో వివిధ ఆకృతులను తయారు చేసి ప్రశంసలు పొందారు. ఆగస్టు 15వతేదీ సందర్భంగా 0.200 మిల్లీ గ్రాముల బంగారాన్ని వినియోగించి జాతీయ పతాకాన్ని తయారు చేశారు. కంటిలోపల పట్టేంత పరిమాణంలో దీన్ని తయారు చేశారు. పదేళ్లకు పైగా కార్మికునిగా ఉంటూ కష్టపడి పనిచేస్తూనే వచ్చిన ఆదాయంలో కొంత మొత్తాన్ని బంగారం కొనుగోలు చేసి వివిధ ఆకృతులను తయారు చేస్తున్నట్లు హరియాదవ్ తెలిపారు. గిన్నిస్ బుక్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యమని కార్మికుడు హరి తెలిపారు. ఇప్పటి వరకు ఒలింపిక్స్, తెదేపా, వైకాపా పార్టీలకు చెందిన లోగోలు, చిరంజీవి నటించిన ఖైదీ నెం.150వ చిత్రం, మక్కా మసీదు చిత్రాలను బంగారంతో తయారు చేశారు.

